



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం 15
డిసెంబర్ 2022


## జేడీఎస్‌కు బీఆర్ఎస్ అండ

- కర్ణాటక రాజకీయాలపై కుమారతో కేసీఆర్ చర్చలు
- శాసనసభ ఎన్నికల్లో ఆర్థిక సాయంపై హామీ

వివరాలు 2 లో..



కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు

## అంశంపై కమిటీ వేస్తాం: అమిత్ షా

వివరాలు 2 లో..



త్వరలో

## 2 వేల నోట్లు రద్దు..

బీజేపీ ఎంపీ సంచలన కామెంట్స్..!




వివరాలు 2 లో..

## హస్తినలో గులాబీ జెండా రెపరెపలు..

బీఆర్ఎస్ ఆఫీసును ప్రారంభించిన సీఎం కేసీఆర్

**దేశ రాజకీయాల్లో అపూర్వఘట్టం**
**కేసీఆర్‌కు జాతీయ, రాష్ట్ర నాయకులు శుభాకాంక్షలు**
**కేసీఆర్ దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు**

**న్యూఢిల్లీ :** దేశ రాజకీయాల్లో అపూర్వఘట్టం ఆవిష్కృతమైంది. దేశంలో గుణాత్మక మార్పు కోసం నడుంకట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు.. బుధవారం ఢిల్లీలో పార్టీ జాతీయ

వివరాలు 2 లో..







2

## ఏఐసీసీలోకి వెంకటరెడ్డి.?

- ఖర్గేను కలిసి మంతనాలు.. - రాష్ట్ర నాయకత్వంపై ఫిర్యాదులు

## దక్షిణ భారత హిట్లర్ కేసీఆర్ :

కాంగ్రెస్ నేత మాణిక్యం టాగోర్

**న్యూఢిల్లీ,** ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, కవితపై సోషల్ మీడియాలో ఎవరు పోస్టులు పెట్టినా పోలీసులు రంగంలోకి దిగుతున్నారంటే కేసీఆర్, కేటీఆర్, ఎంత పిరికిపందలో అర్థమవుతోందని కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంఛార్జి మాణిక్యం టాగోర్ ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ దక్షిణ భారత హిట్లర్‌గా మారారని విమర్శించారు. తమ పార్టీ వార్ రూమ్‌లో తెలంగాణ

వివరాలు 2 లో..



తెలంగాణపై

## కేంద్రం ప్రత్యేక దృష్టి

- రాష్ట్రంలో ఆరోగ్య రంగాభివృద్ధికి కృషి..
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి




తెలంగాణలో ఆరోగ్య రంగాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విస్తృత చర్యలు చేపడుతున్నట్టు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖల మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈమేరకు ఆయన బుధవారం న్యూఢిల్లీలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రూ. 1,028 కోట్లతో హైదరాబాద్ సమీపంలోని బీబీ నగర్ ఎయిమ్స్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు

వివరాలు 2 లో..

ఇండియన్ ఆర్మీకి

## హైదరాబాదీ మిస్సైల్స్..

గర్వంగా ఉందంటూ కేటీఆర్ ట్వీట్



**హైదరాబాద్:** తెలంగాణకు చెందిన కళ్యాణి రాఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్(కేఆర్ఏఎస్) సంస్థ.. భారతీయ రక్షణ దళాలకు మిస్సైళ్లను అందచేస్తున్నది. సుమారు వంద మిస్సైల్ కిట్స్‌ను ఇండియన్ ఆర్మీకి కళ్యాణి సంస్థ ఇస్తున్నది. ఇండియాలో తొలిసారి క్షిపణులను ఉత్పత్తి చేస్తున్నారు. అది కూడా హైదరాబాద్ అడ్డాగా క్షిపణులను తయారీ చేయడం విశేషం. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ స్పందించారు. తెలంగాణకు చెందిన కళ్యాణి సంస్థ .. భారతీయ

వివరాలు 2 లో..

# ఏఐసీసీలోకి వెంకటరెడ్డి.?

**న్యూఢిల్లీ,** వివాదాలతో తరచుగా వార్తల్లో ఉండే కోమటిరెడ్డి వెంకట రెడ్డి బుధవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. అరగంటకు పైగా ఆయనతో తెలంగాణ కాంగ్రెస్ పరిస్థితుల గురించి చర్చించారు. ముఖ్యంగా రాష్ట్ర నాయకత్వం తీరుపై ఖర్గేకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కారణంగా అనేక మంది సీనియర్ నేతలు పార్టీని వీడి వెళ్లిపోతున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. మర్రి చెన్నారెడ్డి, నీలం సంజీవ రెడ్డి వంటి తొలి తరం కాంగ్రెస్ నేతల కుటుంబాల నుంచే నేతలు పార్టీ వీడి వెళ్లిపోయారని మర్రి చెన్నారెడ్డి, వెంకటరామ్ రెడ్డి ఉదంతాలను గుర్తుచేశారు. పార్టీలోని అనేక మంది సీనియర్ నేతలు రాష్ట్ర నాయకత్వం తీరుతో విసిగిపోయారని, పరిస్థితి ఇలాగే కొనసాగితే ఇంకా చాలా మంది పార్టీ వీడి



వెళ్లిపోయే ప్రమాదం ఉందని ఖర్గేతో చెప్పినట్టు తెలిసింది. తాజాగా టీపీసీసీ కార్యవర్గం కూర్పు అనంతరం పలువురు సీనియర్ నేతలు సైతం రాష్ట్ర నాయకత్వంపై విమర్శలు చేసిన ఉదంతాలను కూడా ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఏఐసీసీ దూతగా పార్టీలో నేతల మధ్య సమన్వయం సాధిస్తూ అందరినీ కలుపుకోవాల్సిన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్యం టాగోర్ సైతం రేవంత్ రెడ్డి చెప్పుచేతల్లోనే పనిచేస్తున్నారని వెంకటరెడ్డి చెప్పినట్టు తెలిసింది. ఇద్దరి కారణంగా రాష్ట్రంలో పార్టీ నానాటికీ బలహీనపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖర్గేతో భేటీ అనంతరం కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన సన్నిహితులతో మాట్లాడుతూ ఖర్గే తన అభిప్రాయంతో ఏకీభవించారని చెప్పినట్టుగా తెలిసింది. ముప్పై ఏళ్లుగా పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తూ మంత్రి పదవులను సైతం త్యాగం చేసిన అంశాన్ని ఖర్గే గుర్తుంచుకున్నారని, సోదరుడు రాజగోపాల్ రెడ్డి పార్టీ వీడి వెళ్లిపోయినా సరే తాను మాత్రం పార్టీని వీడకుండా ఉన్నందుకు అభినందించారని తెలిసింది. తాజాగా ప్రకటించిన టీపీసీసీ కార్యవర్గంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డికి చోటు కల్పించనప్పటికీ, జాతీయస్థాయిలో ఆయన సేవలను వినియోగించుకోవాలని పార్టీ భావిస్తోందని ఖర్గే చెప్పినట్టుగా తెలిసింది. త్వరలో ఏఐసీసీ స్థాయిలో జరిపే మార్పులు చేర్పుల్లో తనకు అవకాశం కల్పిస్తానని ఖర్గే చెప్పినట్టుగా వెంకటరెడ్డి సన్నిహితులకు చెప్పారు

## జేడీఎస్‌కు బీఆర్ఎస్ అండ



**బళ్లారి(బెంగళూరు),** కర్ణాటక శాసనసభ ఎన్నికలపై ఈసారి పక్క రాష్ట్రం తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు(%వశ్రీఖఅస్త్రుఖు జష్త్రఅవట వీఱఅఱర్‌వతీ ఖుశ్రీఝుఎబత్‌శ్రీఖు జష్త్రుఅఎతీఖుంవఎష్త్రుతీ ఞుశీ%) చక్రం తిప్పే ప్రయత్నం చేస్తున్నారని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. జేడీఎసను గెలిపించే బాధ్యత తీసుకుంటానని మాజీ ముఖ్యమంత్రి, జేడీఎస్ నేత కుమారస్వామికి ఆయన హామీ ఇచ్చినట్లు సమాచారం. కుమారస్వామితో కేసీఆర్ ఇప్పటికే మూడు నాలుగు పర్యాయాలు నేరుగా చర్చించినట్లు తెలుస్తోంది. తెలంగాణ మంత్రివర్గం సమావేశం తరువాత కర్ణాటక ఎన్నికలపై చర్చించినట్లు పత్రికల్లో కథనాలు వచ్చాయి. కానీ కేసీఆర్, కుమారస్వామి చాలాసార్లు కలుస్తున్నా కొన్ని సందర్భాల్లో మాత్రమే పత్రికల్లోనూ, సామాజిక మాధ్యమాల్లోను వెలుగులోకి వస్తోందని జేడీఎస్ వర్గాలు తెలిపాయి. కేసీఆర్ బీఆర్ఎస్ పేరుతో జాతీయ రాజకీయాల్లో అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో సహకారం ఇవ్వాలని కుమారస్వామి కోరడంతో కేసీఆర్ కూడా అభయ హస్తం ఇచ్చినట్లు పార్టీవర్గాలు బహిరంగంగా చర్చించుకుంటున్నాయి. జేడీఎస్ పార్టీ మండ్య, హాసన్, రామనగర, మైసూరు, తుమకూరు, కోలార్, యాదగిరి, బీదర్, రాయచూరు జిల్లాల్లో బలంగా ఉంది. రాష్ట్రంలో అన్ని చోట్లా కాకుండా జేడీఎస్ పార్టీ బలంగా ఉండే స్థానాలపై మరింత దృష్టిపెడితే గెలుపు సులభమవుతుందని, తిరిగి చక్రం తిప్పవచ్చని జేడీఎస్ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ రంగంలోకి దిగకపోయినా ఆర్థిక సాయం చేస్తే పార్టీ విజయం సులభమవుతుందనే చర్చలు కూడా సాగుతున్నాయి. ప్రధానంగా జాతీయ పార్టీలయిన కాంగ్రెస్, బీజేపీ ఈసారి రాష్ట్రంపై దృష్టి సారిస్తున్న తరుణంలో ప్రాంతీయ పార్టీల ముఖ్యనేతల ఇద్దరూ కలిసి ఎన్నికల వ్యూహం చేయడం రాజకీయంగా మరింత ఆసక్తి నెలకొంది. రాజకీయ చదరంగంలో కేసీఆర్, కుమారస్వామి ఇద్దరూ ఇద్దరే. రాజకీయంగా ఎప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో ఊహించడం కష్టమనే విమర్శ ఉంది. గత 20 ఏళ్లుగా కర్ణాటక రాజకీయాల్లో పదవి కోసం జేడీఎస్ నాయకుడు కుమారస్వామి ఇతర పార్టీలతో వ్యవహరిస్తున్న తీరు ఇందుకు నిదర్శనంగా చెబుతున్నారు.

## త్వరలో 2 వేల నోట్లు రద్దు.. బీజేపీ ఎంపీ సంచలన కామెంట్స్..!

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా పెద్ద నోట్లు రద్దయి దాదాపు ఏడేళ్లు పూర్తయింది. అప్పట్లో రూ. 1000, రూ.500 నోట్లను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. వాటి స్థానంలో కొత్తవి రూ. 2 వేల నోట్లను తీసుకొచ్చింది. అయితే నల్లధనాన్ని కట్టడి చేయాలంటూ రూ.1000 నోట్లను రద్దు చేసిన కేంద్రం రూ. 2 వేల నోట్లను (2000 %అశీవం%) తేవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో రూ. 2 వేల నోట్లను మూడేళ్లుగా ప్రచురించడం ఆపేశారు. అయితే తాజాగా రూ. 2 వేల నోట్లను రద్దు (2 %ష్త్రశీబయిఅఎ అశీవం ఝుఅఎవశ్రీశ్రీఫ్‌అశీఅ%) చేయాలని బీజేపీ ఎంపీలు రాజ్యసభలో కోరడం సంచలనంగా మారింది. తాజాగా బీజేపీ (%దీజీూ%) ఎంపీ సుశీల్ కుమార్ మోదీ (%ూబంష్త్రఱశ్రీ ఖబఝుతీ వీశీ఼ఱ%) రాజ్యసభలో కీలక వ్యాఖ్యలు చేశారు. రూ.2 వేల నోట్లను రద్దు చేయాలని కేంద్రాన్ని ఆయన కోరారు. ఈ పెద్ద నోట్లు ఉన్నవారు వాటిని బ్యాంకుల్లో మార్చుకునేందుకు 2 ఏళ్లు గడువు ఇవ్వాలని సలహా ఇచ్చారు. దేశంలో దాదాపు 2 వేల రూపాయల నోట్లు కనుమరుగయ్యాయని తెలిపారు. ఈ నేపథ్యంలో 2 వేల రూపాయల నోట్లు రద్దు కాబోతోందని వదంతులు మొదలయ్యాయని ఆయన తెలిపారు. అయితే ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. మరో వైపు దేశంలో 2 వేల రూపాయల నోట్లను డ్రగ్స్, మనీలాండరింగ్ లాంటి అక్రమ లావాదేవీలకు ఉపయోగిస్తున్నారని సుశీల్ కుమార్ మోదీ వ్యాఖ్యానించారు. అందుకే మోదీ సర్కారు దశలవారీగా 2 వేల రూపాయల నోట్లను రద్దు చేయాలని కోరారు.

## హస్తినలో గులాబీ జెండా రెపరెపలు..

### బీఆర్ఎస్ ఆఫీసును ప్రారంభించిన సీఎం కేసీఆర్



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్, జేడీఎస్ అధినేత, కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి, తమిళనాడుకు చెందిన విడుతలై చిరుతైగల్ కచ్చి పార్టీ ఎంపీ చిదంబరం, పలు రాష్ట్రాల రైతు సంఘం నాయకులతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం కంటే ముందు.. రాజశ్యామల యాగం పూర్ణాహుతికి ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించేందుకు తెలంగాణ రాష్ట్ర సమితి పేరును ఇటీవలే భారత రాష్ట్ర సమితిగా మార్చిన విషయం తెలిసిందే.

## శ్రీవారి హుండీ ఆదాయం రూ.5.50 కోట్లు

**తిరుమల: తిరుమల )** శ్రీవారికి హుండీ ఆదాయం భారీగా లభించింది. సోమవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు హుండీలో సమర్పించిన కానులను మంగళవారం లెక్కించగా రూ.5.50 కోట్లు లభించినట్టు టీటీడీ బుధవారం ప్రకటించింది.మంగళవారం 63,214మంది భక్తులు



దర్శించుకోగా 23,147మంది తలనీలాలు సమర్పించారని టీటీడీ ప్రకటించింది. 17నుంచి జనవరి 14 వరకు శ్రీవారి ఆలయంలో సుప్రభాతం స్థానంలో తిరుప్పావై తిరుమల వేంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబరు 16వ తేదీన ప్రారంభం కానుంది. సాయంత్రం 6.12 గంటలకు ధనుర్మాస ఘడియలు మొదలుకానున్న నేపథ్యంలో 17వ తేదీ నుంచి జనవరి 14వరకూ వేంకటేశ్వరస్వామికి వేకువజాము నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు.ధనుర్మాస ఘడియలు 2023 జనవరి 14న ముగియనున్నాయి.

## ఇండియన్ ఆర్మీకి హైదరాబాదీ మిస్సైల్స్..



ఆర్మీకి మిస్సైల్ కిట్స్ అందించడం గర్వంగా ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. ఆయన తన ట్విట్టర్‌లో ఇవాళ ఓ పోస్టు చేశారు. రక్షణ రంగంలో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. బాబా కళ్యాణ్ జీకి తన ధన్యవాదాలు అంటూ మంత్రి కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ జెండాను కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించి, కేసీఆర్ ఆశీనులయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు జాతీయ, రాష్ట్ర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణపై కేంద్రం ప్రత్యేక దృష్టి,




**న్యూఢిల్లీ,** తెలంగాణలో ఆరోగ్య రంగాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విస్తృత చర్యలు చేపడుతున్నట్టు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖల మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈమేరకు ఆయన బుధవారం న్యూఢిల్లీలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రూ. 1,028 కోట్లతో హైదరాబాద్ సమీపంలోని బీబీ నగర్ ఎయిమ్స్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు దాదాపు రూ. 800 కోట్లతో వివిధ నిర్మాణాలను చేపట్టినట్టు వెల్లడించారు. అలాగే సనత్ నగర్‌లోని ఈఎస్ఐసీ ఆసుపత్రిలో కొత్త ఓపీడీ బ్లాక్ నిర్మాణం, అధునాతన వైద్య సదుపాయాల కల్పన కోసం రూ. 1,032 కోట్లను కేటాయించామన్నారు. ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్ష యోజన పథకం కింద ఆదిలాబాద్‌లోని రిమ్స్, వరంగల్‌లో ని కాకతీయ మెడికల్ కాలేజీలకు ఒక్కో దానికి రూ.120 కోట్ల చొప్పున మొత్తం రూ.240 కోట్లు ఖర్చు చేసి నూతన బ్లాకుల నిర్మాణాలను చేపట్టినట్టు కేంద్రమంత్రి వివరించారు. రూ.902 కోట్లతో ఆయుష్మాన్ భారత్ పథకం కింద తెలంగాణ రాష్ర వ్యాప్తంగా 4,549 హెల్త్ %ఁ% వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్రంలో దాదాపు రూ.30 కోట్ల నిధులతో నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ సదరన్ రీజియన్ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్టు ఆయన వెల్లడించారు. కరోనా సమయంలో ఆక్సిజన్ కోసం ఏర్పడిన డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వాసుపత్రులలో పీఎం కేర్స్ నిధుల ద్వారా 50 ఆక్సిజన్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని తెలిపారు.స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా రూ.3,744 కోట్ల వ్యయంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 31.2 లక్షల మరుగుదొడ్లను నిర్మించామని వివరించారు. ప్రతి జిల్లాలో వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలన్న నరేంద్రమోదీ ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా లేఖలు పంపవలసినదిగా కోరినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన లేదని విమర్శించారు. ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, అందుబాటు ధరలలో మందులు, వ్యాక్సిన్లు, వైద్య విద్య, ఆయుష్, యోగా, పరిశుభ్రమైన వాతావరణం అనే 6 అంశాలలో ప్రగతిని సాధించడమే లక్ష్యంగా నరేంద్రమోదీ ప్రభుత్వం పని చేస్తోందని ఆయన వివరించారు..

## దక్షిణ భారత హిట్లర్ కేసీఆర్ :

### కాంగ్రెస్ నేత మాణిక్యం టాగోర్



**న్యూఢిల్లీ,** ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, కవితపై సోషల్ మీడియాలో ఎవరు పోస్టులు పెట్టినా పోలీసులు రంగంలోకి దిగుతున్నారంటే కేసీఆర్, కేటీఆర్, ఎంత పిరికిపందలో అర్థమవుతోందని కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంఛార్జి మాణిక్యం టాగోర్ ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ దక్షిణ భారత హిట్లర్‌గా మారారని విమర్శించారు. తమ పార్టీ వార్ రూమ్‌లో తెలంగాణ పోలీసులు దౌర్జన్యం చేశారని, ఎలాంటి వారెంట్ లేకుండా కార్యాలయంలోకి వచ్చి హంగామా సృష్టించారని చెప్పుకొచ్చారు. ఒక్క ఫేస్ బుక్ పోస్టును సాకుగా చూపి ఐదుగురిని అరెస్టు చేయడంపై లోక్‌సభలో చర్చ కోరుతూ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టానని మాణిక్యం టాగోర్ వెల్లడించారు. రాష్ట్రంలో ధర్నాలు, ప్రదర్శనలు చేపట్టాలని టీపీసీసీ చీఫ్ పిలుపునిచ్చారని తెలిపారు.అనంతరం ఆయన టీపీసీసీ పదవులపై స్పందించారు. టీపీసీసీ పదవుల కోసం తమ పార్టీలో పోటీ ఎక్కువగా ఉందని, చాలా మంది నేతలు తమకు బాధ్యతలు కావాలని కోరుకుంటున్నారన్నారు. అప్పటికే 84 మందిని ప్రధాన కార్యదర్శులుగా నియమించినప్పటికీ ఇంకా కొందరు నేతలకు పదవులు దక్కలేదని అన్నారు. జాబితాలో లేనంతమాత్రాన వారు సమర్థులు కాదని అనుకోవద్దని స్పష్టం చేశారు. పార్టీలో ఉన్న అందరూ సమర్థులేనన్న ఆయన, అందరూ ఐకమత్యంగా ఉండాలని కోరారు. అసంతృప్తి ఏదైనా ఉంటే పార్టీలోనే చర్చించాలని, మీడియా ముందుకు వెళ్లకండి అంటూ మాణిక్యం టాగోర్ పార్టీ నేతలకు విజ్ఞప్తి చేశారు. మీడియా ముందుకు వెళ్తే సమస్య పరిష్కారం కాకపోగా మరింత పెరుగుతుందని సూచించారు.మీడియా ముందుకు వెళ్లి రచ్చ చేయడాన్ని పార్టీ తీవ్రంగా పరిగణిస్తుందని తేల్చి చెప్పారు. తాము ఇంతగా చెప్పినప్పటికీ కొందరు సీనియర్లు మీడియా ముందుకొచ్చారన్న ఆయన, మీడియాలో రచ్చ చేయడం ఒక రోగ లక్షణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవులు దక్కలేదన్న అసంతృప్తిపై తాము పార్టీలో అంతర్గతంగా చర్చించుకుంటామని, సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించుకుంటామని స్పష్టం చేశారు.

## కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు అంశంపై కమిటీ వేస్తాం: అమిత్ షా

కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు అంశాన్ని పరిష్కరించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో ఇరు రాష్ట్రాల సీఎంలు సమావేశమయ్యారు. సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయని అమిత్ షా తెలిపారు. రాజ్యాంగ పద్ధతిలో తీర్మానం చేయాలని ఇరు రాష్ట్రాల సీఎంలు అంగీకరించారన్నారు. ఐపీఎస్ నేతృత్వంలో కమిటీ వేస్తామని చెప్పారు. ప్రతి రాష్ట్రం నుంచి ముగ్గురు మంత్రులతో కమిటీ వేస్తామన్నారు. శాంతిభద్రతల సమస్యను పరిశీలించడానికి సీనియర్ పోలీసు అధికారిని నియమిస్తామన్నారు. తద్వారా రెండు రాష్ట్రాల నుంచి వచ్చే ప్రయాణికులు, వ్యాపారులకు ఎలాంటి సమస్యలు ఉండవని చెప్పారు. సోషల్ మీడియాలో అసంతృప్తిని వ్యక్తం చేసే వారిపై.. పోలీసు కేసులు నమోదు చేస్తామని షా స్పష్టం చేశారు. రాజ్యాంగ నిబంధనలు అనుసరించి రెండు రాష్ట్రాల్లో శాంతిని నెలకొల్పుతామని అమిత్ షా అన్నారు. ఈ అంశాన్ని రాజకీయం చేయొద్దని ఇరు రాష్ట్రాల ప్రతిపక్షాలను ఆయన కోరారు. రెండు రాష్ట్రాల సరిహద్దు వివాదంపై సుప్రీం కోర్టు తీర్పు వచ్చే వరకు ఎవరూ మాట్లాడొద్దన్నారు. ఇందుకు కాంగ్రెస్, ఉద్ధవ్ థాక్రే వర్గం సహకరించాలని అమిత్ షా కోరారు. మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లా అక్కల్ కోట్ తహసీల్ పరిధిలోని 11 గ్రామాలు తమకు సరైన ప్రాథమిక సౌకర్యాలు లేవని.. తమను కర్ణాటక ప్రాంతంలో కలపాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఈ విషయాన్ని కర్ణాటక సీఎం బొమ్మై ప్రస్తావించడంతో ఇరు రాష్ట్రాల మధ్య వివాదం మొదలైంది. ఇదిలా ఉంటే పూణేలోని కర్ణాటక నెంబర్ ప్లేట్ ఉన్న ప్రైవేట్ బస్సుపై శివసేన వర్గం దాడికి పాల్పడింది. దీంతో కర్ణాటక బెలగావిలో మహారాష్ట్ర లారీపై ఆందోళనకారులు దాడులు చేశారు. ఒక విధంగా చెప్పాలంటే..1956లో రెండు రాష్ట్రాలు ఏర్పడినప్పటి నుంచి ఈ సమస్య అలాగే కొనసాగుతోంది.



# పేద ప్రజలకు సేవ చేయడం కోసమే బీర్ల ఫౌండేషన్





## సుజల దాతగా బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్

గుండాల మండలం అంబాల గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన బీర్ల అయిలయ్య

ప్రతి గ్రామంలో మంచినీటిని అందిచిచాలానే ఉదేశ్యం తో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన బీర్ల ఫౌండేషన్ చైర్మన్,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య

ముందుగా అంబాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి వచ్చినటువంటి బీర్ల అయిలయ్య ని గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు నాయకులు ఘనంగా స్వాగతించారు.రిబ్బన్ కట్ చేసి వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు సంజీవరెడ్డి. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బిర్లా ఫౌండేషన్ వైస్ చైర్మన్ వీర సారపు యాదగిరి గౌడ్ మాజీ ఎంపీపీ ధ్యాప కృష్ణారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గేను కలిసిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్:ఏఐసీసీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ఖర్గేకు అభినందనలు తెలిపిన కోమటిరెడ్డితెలంగాణ రాజకీయ పరిస్థితులు,నేతలు పార్టీ వీడటం మర్రి శశిధర్ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి సహా పలువురు సీనియర్ నేతల రాజీనామాల అంశాన్ని ఖర్గేకు వివరించిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిఅరగంట పాటు ఖర్గేతో సమావేశమైన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

## సూదగాని ఫౌండేషన్ సహకారంతో అయ్యప్ప స్వాములకు అన్నదానం



-బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్:

మోట కొండూరు మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం అయ్యప్ప స్వాముల సన్నిధానం వద్ద సుదగాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూదగాని హరిశంకర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో రఘునాధ రాజు బుగ్గ శ్రీశైలం వెంకట మల్లేష్ కనపర్తి నాగేశ్వరరావు లోడి మల్లేష్ అనంతుల నవీన్ రెడ్డి వెంకటేష్ కొప్పుల శ్రీనివాస్ రెడ్డి గడ్డం రమేష్ మానెగుళ్ల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు..

## బిర్ల ఐలన్న ఆదేశాల మేరకు వార్ రూమ్ పైన దాడికి నిరసనగా కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం




తుర్కపల్లి మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్

ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీర్ల ఐలన్న పిలుపు మేరకు వారం పైన దాడిని నిరసిస్తూ చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు చాడ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ వ్యూహకర్త కార్యాలయం పై పోలీసుల దాడి సీట్ చేయడం పట్ల పోలీసుల పెత్తనం ఏంటని ప్రశ్నించారు కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తుంటే పోలీసులు ఇలా వివరించడం దారుణమని అన్నారు ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకు వ్యతిరేకత పెరుగుతుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో రుస్తాపూర్ ఎంపీటీసీ దానావత్ మోహన్ బాబు నాయక్ జిల్లా ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి గడ్డమీది నిఖిల్ గౌడ్ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి పవన్ వీరారెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వల్లపు రమేష్ మంచిరోని మామిడి గ్రామ శాఖ అధ్యక్షులు పుస్తక వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్ పైన దాడిని ఖండించిన బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్



ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య గారిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు బీర్ల అయిలయ్య ని ఘనంగా సన్మానించిన గుండాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు

అనంతరం సోషల్ మీడియా విభాగం వారు రూమ్ పైన దాడికి నిరసనగా మీడియా సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.ప్రజాస్వామ్యనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని,చట్టంన్ని పూర్తిగా చేతులోకి తీసుకొని పోలీసుల తో నాటకాలు ఆడిస్తున్నారని తెలిపారు.గతంలో తెలంగాణ ఉద్యమంలో ఉతమిచ్చిన ఈ సోషల్ మీడియా ఇప్పుడు మీకు ఇబ్బంది గా ఉంద అని ప్రశ్నించారు..కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్ పైన దాడి చేయడం ఎంతవరకు సమంజసమని అడిగారు.కేసీఆర్ కు దమ్ము ధైర్యం లేక ప్రజాస్వామ్య బద్ధంగా ఎదురుకోలేక కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం పై దాడి చేయడం సరికాదని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజాలవద్దకు వెళ్లి 2023 లో మీకు బుద్ధి చెపుతామని హెచ్చరించారు బీర్ల అయిలయ్య



## బిఆర్ఎస్ పార్టీ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు




సుర్వి యాదయ్య గౌడ్
తెలంగాణ సర్పంచ్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

యాదాద్రి వార్త మిర్రర్

ముఖ్యమంత్రి దేశంలోనేప్రజల మనసులో ఉన్నంత స్థానం సంపాదించాలని భారతదేశానికి అభివృద్ధి చెందాలంటే భారత రాష్ట్ర సమితి పార్టీ అవసరం కెసిఆర్ అవసరమని విద్యార్థులు మేధావులు ప్రజలు కేసీఆర్ ప్రధాని కావాలని బలమైన ఆకాంక్ష ప్రజల్లో ఉందని అన్నారు తెలంగాణ వచ్చి ఏడు సంవత్సరాల లోనే ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో రాణించారు ప్రపంచంలోనే దేశాన్ని ఉన్నంత స్థాయికి తీసుకు పోవాలంటే కేసీఆర్ ప్రధాని కావాలి ప్రజల సంక్షేమ పథకాలు రైతులకు కార్మికులకు సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రణాళికలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు అందుకే బిఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్నట్టు పెద్ద ఎత్తున హాజరయ్యారు

## ప్రజల కోసమే ప్రజా సేవకే బిర్ల ఫౌండేషన్

టి పి సి సి ప్రధాన కార్యదర్శి
బిర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్



ఆలేరు నియోజకవర్గ ప్రజల కోసం ప్రజాసేవకై బీర్ల ఫౌండేషన్ చైర్మన్

బీర్ల అయిలయ్య మాట్లాడుతూ పేద ప్రజాలకోసమే బీర్ల ఫౌండేషన్ ఉందని ఇప్పటికి బీర్ల ఫౌండేషన్ సౌజన్యం తో నియోజకవర్గంలో సుమారు 120 గ్రామాలకు వాటర్ ప్లాంట్ లు పెట్టమని అన్నారు.ఇప్పటికే కరోన సమయంలో ప్రతి ఇంటికి బియ్యం,మస్కులు,నిత్యావసర సరుకులు అందజేసామని తెలిపారు..నియోజకవర్గంలో నాలుగు అంబులెన్స్ లతో సేవలు అందిస్తున్నామని తెలిపారు.మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పల్లెలు అభివృద్ధి జరుగుతాయన్నారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు అండెం సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు,బీర్ల ఫౌండేషన్ వైస్ చైర్మన్ ఈరసారపు యదగిరి గౌడ్,మాజీ ఎంపీపీ ధ్యాప కృష్ణా రెడ్డితదితరులు పాల్గొన్నారు..

## 1100 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్



అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 14

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం మరియు నాగర్కర్నూల్ జిల్లా వెల్దండ మండలాలలో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 1100 మంది విద్యార్థిని విద్యార్థులకు

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, తలకొండపల్లి మండల జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ఉచితంగా క్రీడా దుస్తులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరిక నిర్మూలన విద్యతోనే సాధిస్తామని కాబట్టి విద్యార్థులందరూ బాగా చదువుకొని తల్లిదండ్రులకు అలాగే చదువు నేర్పిన గురువులకు మంచిపేరు తీసుకరావాలన ఈ సందర్భంగా విద్యార్థులను ఆశీర్వదించారు అలాగే రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేసారు

ఈ కార్యక్రమంలో వారితో పాటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి,వెంకటేష్, తలకొండపల్లి ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,పడకల్ ఎంపిటిసి రమేష్,అంబేద్కర్ జాతర అధ్యక్షుడు సుదాకర్,శృతిలయలు అకాడమీ చిత్తరంజన్ దాస్,నాయకులు జగన్,గణేష్,కిశోర్,విజేందర్, అంజద్ విజేష్ మహేష్ విజేందర్ పవర్ కృష్ణ శేఖర్ వెంకటేష్ మహేందర్ నిరంజన్




## సునీల్ కనుగోల్ ఆఫీస్ లపై దాడులను ఖండించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు సురిగి నరసింహ గౌడ్ దాడులకు నిరసనగా కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

మునుగోడు. వార్త మిర్రర్ :



రాజకీయ వ్యూహకర్త కార్యాలయంలో పోలీసుల సోదాలు, అక్రమ అరెస్టులను నిరసిస్తూ టిపిసిసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు టీ పిసిసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ చలమల్ల కృష్ణా రెడ్డి నాయత్వంలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్దం చేయటం జరిగింది.. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు సురగి నరసింహ గౌడ్ మాట్లాడుతూ ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయకుండా ఆఫీసులపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్య స్వేచ్ఛను అరిస్తున్న కెసిఆర్ కు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్తామని అన్నారు ప్రభుత్వానికి వ్యతరేకంగా నినాదాలు చేశాం.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా , సీనియర్ నాయకులు పాల్వాయి చెన్నారెడ్డి, నిమ్మల స్వామి, బీమనపల్లి సైదులు, నాయకులు మేకల శ్రీనివాస్ రెడ్డి, ముచ్చపోతుల నర్సింహా, ఆరేళ్ల సైదులు, దోటి వెంకటేశ్వర్లు, బోయపర్తి లింగయ్య, జాల నర్సింహా, మేక ప్రదీఫ్ రెడ్డి, బొజ్జ మల్లయ్య, నరేష్, నాగం నర్సిరెడ్డి, జనగాం రాము, జిట్టగోని మల్లేష్, దాసరి రాజు, గోవర్ధన్, మందుల అంజయ్య, నజీర్ బాబా, వేణు, దుబ్బ రాజమల్లు లు పాల్గొనటం జరిగింది..

## నూతన వధూవరులని ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



యాదాద్రి వార్త మిర్రర్:

భువనగిరి పట్టణ టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి బామ్మర్ది వివాహానికి హాజరైన భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం పాండు ఏవి కిరణ్ కుమార్ ర్యాకల శ్రీనివాస్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఇట్టబోయిన గోపాల్ కస్తూరి పండు తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలి

రాష్ట్ర బిజెపి నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్:



తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబ చేతిలో బందీ అయిందని సుదగాని హరిశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు కుటుంబ పాలనతో రాష్ట్రానికి తీరని నష్టం జరుగుతుందని అన్నారు బిఆర్ఎస్ అవినీతి పాలనపై బండి సంజయ్ పోరాటం చేస్తున్నారని ఈనెల 15న జరిగే ఐదవ ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభను బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నూతన వధూవరులని ఆశీర్వదించిన సుదగాని హరి శంకర్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్:

ఆలేరు పట్టణ కేంద్రంలోనీ లక్ష్మీ గార్డెన్స్ లో గడ్డం నరసింహ ముదిరాజ్ కుమారుడి వివాహ వేడుకల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర బిజెపి నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు

# మృత్య కారుల నోట్లో మట్టి కొట్టిన ఆమనగల్ మున్సిపాలిటీ

## గంగ పుత్రులకు అండగా బి ఆర్ ఎస్ పార్టీ

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 14

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ పాలకవర్గం నిర్లక్ష్యానికి అమనగల్ బీసీ హాస్టల్ ముందల గంగపుత్రులు చాపల పొంగలి జీవనం సాగిస్తుంటారు ఆయన అది చూసుకోకుండా ఆమనగల్ మున్సిపాలిటీలో ఉన్న చెత్త తీసుకొచ్చి నడిరోడ్డు మీద వేయడం జరిగింది ఆమనగల్ మున్సిపాలిటీ పాలకవర్గ%శ% చేతకాని నిర్లక్ష్యానికి నిదర్శనమని టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు నేనావత్. పత్య నాయక్ చెప్పడం జరిగింది. అదేవిధంగా అమంగల్ ని స్వచ్ఛ మున్సిపాలిటీగా చేస్తామని నడిరోడ్డులో చెత్త వేయడం చెత్త వేసి అక్కడ ఎన్నో ఏళ్ళ నుంచి జీవన ఉపాధి పొందుతున్న ముదిరాజులు గంగపుత్రులు చేపలు అమ్ముకుంటూ ముదిరాజులను ఉన్నపలంగా అక్కడ నుంచి తీసేయమని చెప్పి ఆమనగల్ మున్సిపాలిటీలో ఉన్న చెత్తను కుక్క శవాలు పందుల శవాలు, తీసుకొచ్చి అక్కడ పడేయడం ఎంతవరకు సమన్యాసం అని వాళ్లకి ప్రత్యామ్నాయంగా ఏదో ఒకచోట వాళ్ల వ్యాపారం జరిగే విధంగా స్థలం చూపించి ముదిరాజులకు జీవన ఉపాధి కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. మరియు ముందు ఆలోచన లేకుండా





నివాసన యోగ్యం అయినా స్థలంలో డంపింగ్ యార్డ్ నిర్మించి ప్రజలకు ఇబ్బందులకు గురి పెడుతున్నారు. వెంటనే ప్రజలకు దూరంగా ఉండే విధంగా అనువైన స్థలానికి ఎంపిక చేసి డంపింగ్ యార్డ్ నిర్మించాలని డిమాండ్ చేయడం జరిగింది. రాబోయే కాలంలో ఈ మున్సిపాలిటీలో ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు నేనావత్. పత్య నాయక్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమంగల్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు తల్లోజు రామకృష్ణ, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. సయ్యద్ ఖలీల్, మాజీ వార్డ్ నెంబర్ వస్పుల సాయిలు. మున్సిపాలిటీ జనరల్ సెక్రెటరీ ఎనుముల. రమేష్, మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు వడ్డే. వెంకటేష్, ఉపాధ్యక్షులు పూసల భాస్కర్, వడ్డే మోని శివకుమార్, మల్లేష్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లందం. యాదయ్య, మున్సిపాలిటీ మైనార్టీ యూత్ అధ్యక్షులు ముజాహిద్, టిఆర్ఎస్ మున్సిపాలిటీ వర్కింగ్ యూత్ ప్రెసిడెంట్ మద్దూరి ఆనంద్, జంతుక కిరణ్, రంజిత్, లందం. గిరి, అరుణ్ కుమార్, రాములు, అఫ్రోజ్, యాదయ్య, విటాయిపల్లి రమేష్, కొమ్ము ప్రసాద్, విక్రమ్, అల్లాజి, సైదులు, యాదమ్మ, బాలకృష్ణ, రాంబాబు, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# అమరవీరుల పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుదాం

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్
అమర వీరుల పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుదామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు

హుజూర్ నగర్ డిసెంబర్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి

సీతారాంపురం బుధవారం గ్రామం లో జరిగిన దివంగత సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ రామిశెట్టి కోటయ్య సంతాప సభలో ఆయన మాట్లాడుతూ

ఎన్ని అవాంతరాలు ఎదురైనా ప్రజల పక్షాన నిలిచి పోరాడిది ఎర్రజెండానేనని, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా, శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని పేదవాడి కొరకు పుట్టిందే ఎర్రజెండా అని ఎన్నిరాజకీయ తుఫానులు ఎదురైన ఎదురొడ్డి నిలిచేది ఎర్రజెండా బిడ్డ లేనని వారు అన్నారు.

బేతవోలు దొర ఆగడాలకు వ్యతిరేకంగా దొర గడి పైజరిగిన దాడిలో,ఆనాడు జరిగిన భూ పోరాటంలో కోటయ్య ప్రధాన పాత్ర పోషించాడని నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులకు కుడి భుజంగా నిలిచి ఈ ప్రాంతంలో అనేక మంది యువ కమ్యూనిస్టులను తయారు చేశాడని, నాటి తెలంగాణ సాయుధ పోరాటాన్ని కొంతమంది నేటి అవకాశవాద రాజకీయ పార్టీలు అది హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా వక్రీకరిస్తున్నారని, నాడు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముస్లింలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు అని




వారు గుర్తు చేశారు,

ఆనాడు జరిగిన పోరాటం కేవలం నిజాం నవాబుమీద మాత్రమే కాదని

వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, బానిసత్వానికి వ్యతిరేకంగాజరిగిన పోరాటంలోకమ్యూనిస్టుల త్యాగాలు ఎవరూ విస్మరించలేనివనివారు అన్నారు.

సంతాప సభ కు సిపిఐ సీనియర్ నాయకులు కడియాల అప్పయ్య అధ్యక్షత వహించగా, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్,పోకల వెంకటేశ్వర్లు,మండవ వెంకటేశ్వర్లు,సిపిఐఎంల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య,

హుజూర్ నగర్ టౌన్ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, హుజూర్ నగర్ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, మట్టంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెల్కపల్లి గురుకుల పాఠశాల సమస్యలు వెంటనే పరిష్కరించాలి బిఎస్పీ డిమాండ్.

నాగరకర్నూల్ జిల్లా
తెలకపల్లి వార్త మిర్రర్ :

బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో ఇ రోజు తెల్కపల్లి గురుకుల పాఠశాలను సందర్శించడం జరిగింది. గురుకులంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా ఇంటర్ విద్యార్థులకు డిసెంబర్ అయిపోతున్న, కొన్ని సబ్జక్ట్స్ చెప్పేందుకు సరైన టీచర్స్ లేకపోవడం దారుణం అన్నారు. ఇంటర్ విద్యార్థులకు 2 నెలల్లో బోర్డు ఎగ్జామ్స్ ఉంటాయని, ఆ ఎగ్జామ్స్ లో విద్యార్థులు ఎలా పాస్ అవుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 700మంది విద్యార్థులకు సరిపడా డైనింగ్ హాల్ లేక, ప్రతి రోజు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. క్యాటరింగ్ కాంట్రాక్టర్ మరియు స్వీపింగ్ కాంట్రాక్టర్ విద్యార్థులకు సరిపడా వర్కర్స్ ను పెట్టకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. దీంతో విద్యార్థులు వారి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారని అన్నారు. వెజిటేబుల్ సప్లయర్ నాణ్యత లేని కూరగాయలను సప్లై చేస్తున్న, ప్రిన్సిపాల్ అటువంటి కూరగాయలను విద్యార్థులకు ఎందుకు వడ్డీస్తుందని అడిగారు. ప్రిన్సిపాల్ అన్నీ రకాల టెండర్ దారుల పట్ల కఠినంగా వ్యవహరించి, విద్యార్థుల క్షేమం కోసం పని చేయాలనీ కోరారు. బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్పీ, గురుకులాల కార్యదర్శిగా ఉన్నప్పుడు అన్నీ సవ్యంగా జరిగేవని తెలిపారు. డా. ఆర్ఎస్పీ కార్యదర్శిగా తప్పుకున్న వెంటనే ప్రభుత్వం మరియు సిబ్బంది గురుకులాలను




అదోగతి పట్టించారని ఆరోపించారు. రానున్న బహుజన రాజ్యంలో విద్యకే మొదటి ప్రాధాన్యత అనీ వివరించారు. తదానంతరం ప్రిన్సిపాల్ కు వినతి పత్రం ఇచ్చారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు పృథ్వీ రాజ్, నాగర్ కర్నూల్ పట్టణ అధ్యక్షులు కళ్యాణ్, తెల్కపల్లి మండల అధ్యక్షులు ఆర్.శివ శంకర్, ఉపాధ్యక్షులు సాయిబాబా, కార్యదర్శి సామ చెన్నయ్య, బిఎస్పీ తెల్కపల్లి మండల నాయకులు సురేష్, రామ్, శ్రీధర్, సంపత్, వెంకట్ లక్ష్మయ్య లు పాల్గొన్నారు.

## నూతన వధూరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్



దేవరకొండ డిసెంబర్ 14 వార్త మిర్రర్ ::::

దేవరకొండ నియోజకవర్గం లో పలు వివాహ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ మాజీ సభ్యులు నేనావత్ బాలు నాయక్.,వారితో పాటు టీపీసీసీ నాయకులు సిరాజ్ ఖాన్,నేరేడుగొమ్ము మండల పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు పాపా నాయక్,మాజీ జడ్పీటీసీ హరి నాయక్, ఎస్టీ సెల్ డిండి మండల అధ్యక్షులు లక్పతి నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు పాండు నాయక్,రమేష్ నాయక్, తదితరులుపాల్గొన్నారు..

## నల్లగొండ పట్టణంలో ప్రజా గోసబిబిబీజేపీ భరోసా యాత్ర రేపు 7 వ రోజు...

ముఖ్యఅతిథిగా రానున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు....

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్...



నల్లగొండ పట్టణంలో ప్రజాగోషబి బీజేపీ భరోసా బైక్ ర్యాలీ రేపు 7రోజు సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని నల్లగొండ జిల్లా బిజెపి మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ యాత్ర నల్గొండ పట్టణం లోని పాతబస్తీ నుండి ప్రారంభం అవుతుందని ,పాతబస్తీలో గల హనుమాన్ దేవాలయం లో ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి బైక్ ర్యాలీని అక్కడ నుంచి ప్రారంభిస్తారని పాలకూరి రవి గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు, నల్లగొండ పట్టణంలోని అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా రవి గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## టి ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగం నూతన మండల అధ్యక్షుడు గా నేనవత్ కళ్యాణ్ నాయక్



జి ఎస్ ఆర్ యువసేన నాయకులు సుమన్ నాయక్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 14

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్లు మండలం తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం అమనగల్లు మండల అధ్యక్షుడు గా సీతారాం నగర్ తండా గ్రామ పంచాయతీ, పుల్గొని పల్లి తండాకు చెందిన నేనవత్ కళ్యాణ్ నాయక్ ను నియమించిన టిఅర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్.కళ్యాణ్ నాయక్ మాట్లడుతూ విద్యార్థుల సమస్యలు తీర్చడానికి నేను ఎల్లపుడు ముందుటానని, తెరాస ప్రభుత్వం విద్యార్థులకు గురుకుల పాఠశాలలు నెలకొల్పి, నాణ్యమైన విద్యానందిస్తుందని తెలిపారు.నా నియమాన్ని కృషి చేసిన టిఅర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, టిఅర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్,నియోజవర్గ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, రమేష్, పరమేష్, గణేష్, శివ, రాజు, తదితులున్నారు..

## గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టాలని ఎంపీపీ కొమ్ము మధు

నాగర్ కర్నూల్ జిల్లా
తెలకపల్లి వార్త మిర్రర్ 14/12



తెలకపల్లి మేజర్ న్యూతెలకపల్లి మండల కేంద్రంలో బుధవారము మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ ము ఉపాధి హామీ మరియు క్రీడా ప్రాంగణాలు మరియు శానిటేషన్ తదితర అంశాల పైన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ కొమ్ము మధుగారు మాట్లాడుతూ గ్రామాలలో వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ కార్యక్రమాలను విధిగా చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించడం జరిగింది అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్ల తో మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి పనులను వెంటనే చేపట్టి ప్రజలకు ఉపాధి పనులను చూపించాలన్నారు.అదేవిధంగా నర్సరీలను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా విధిగా ప్లాంటేషన్ కార్యక్రమాలను చూస్తూ చెట్లు పోయిన ప్లేస్ లలో మళ్లీ చెట్లను నాటి వాటికి పాదులు చేస్తూ పరిరక్షించాలి అని అన్నారు ఎంపీడీవో చిన్నమ్మ ఎం పి ఓ వెంకట్ ఏపీవో మల్లేష్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ప్రజాసంగ్రామయాత్ర ముగింపు బహిరంగ సభ విజయవంతం చేద్దాం..

-అందెల శ్రీరాములు

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్



రేపటి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభ

రేపు కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ గ్రౌండ్స్ లొ జరిగే బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా హాజరవుతారని నీ బహిరంగ సభను బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని మహేశ్వరం నియోజకవర్గం కాషాయ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. బహిరంగ సభకు జనసమీకరణ చేయాలని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ కోరారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ టీఆర్ఎస్ తో తెలంగాణ సమాజానికి ఏం ఒరిగింది లేదు ఇప్పుడు భారత్ రాష్ట్ర సమితి తో దేశానికి ఎలాంటి లాభం ఉండబోదని తెలంగాణ వనరులను దోచుకున్నట్లే దేశ సంపదను కొల్లగొట్టేందుకు కల్వకుంట్ల ముఠా పన్నగం పన్నుతోందని విమర్శించారు.అందెల శ్రీరాములు అనంతరం నియోజకవర్గం నేతలతో బహిరంగ సభకు జనసమీకరణ గురించి ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

## రైతులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది



తుర్కయంజాల్ ,వార్త మిర్రర్:

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో మునగనూర్ సర్వే నెంబర్ 120 , మన్నెగూడ సర్వేనెంబర్ 27లో రైతులు హెచ్ఎండియకు భూములు ఇచ్చినవారికి బుధవారం ఆర్డిఓ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో వెంకటాచారి ఆధ్వర్యంలో ప్లాట్లను పంపిణీ చేశారు. మునగనూరులోని 20మంది లబ్దిదారులకు 500 గజాల స్థలం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, మన్నెగూడలోని సర్వే నెంబర్ 27లో 19 లబ్దిదారులకు 400 గజాల స్థలం చొప్పున ప్లాట్లను లాటరీ ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, కౌన్సిలర్లు వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, సంగీతమోహన్‌గుప్తా, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి , సహకార బ్యాంకు డైరెక్టర్ సామ సంజీవరెడ్డి, రాగన్న గూడ మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి, ఎమ్మార్వో అనితారెడ్డి, ఆర్ఐ భిక్షపతి, వీఆర్ఏ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## గులాబీమయమైన ఢిల్లీలోని సర్దార్‌పటేల్ రోడ్ బీఆర్ఎస్ నేతల సందడి



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**

బీఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఢిల్లీలోని సర్దార్‌పటేల్ రోడ్డు గులాబీమయమైంది. ఎస్పీ రోడ్‌లో బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు, కటౌట్లతో ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తోంది. మరోవైపు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన పార్టీ శ్రేణులు, ముఖ్య నేతలతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది.దేశంలో గుణాత్మక మార్పు కోసం నడుంకట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీలో బీఆర్ఎస్ నూతన కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించడం శుభ పరిణామం అని తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పలువురు రాష్ట్ర మంత్రులు ముఖ్య నేతలు ఎమ్మెల్సీ కవిత హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## చండూర్ మున్సిపాలిటీలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ....

**చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న ......**

**చండూరు వార్త మిర్రర్....**



చండూరు మున్సిపాలిటీలోని శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న గార్ల కుమార్తె కుమారి తేజస్విని పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో గురుస్వాములు చండూరు 3 వ వార్డ్ కౌన్సిలర్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ ధోటి వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, అయితరాజు మల్లేష్, కట్ట అంజయ్య బొమ్మరబోయిన వెంకటేశ్వర్లు, కారింగు రామ్మూర్తి, సముద్రాల వెంకన్న మరియు కన్య స్వాములు, కత్తి స్వాములు, గంట స్వాములు, దాదాపు 500 మంది స్వాములు పాల్గొన్నారు. అనంతరం వచ్చిన అయ్యప్పస్వాములకు అందరికీ స్వయంగా చైర్మన్ దంపతులు తోకల చంద్రకళ వెంకన్న గార్లు వారి చేతులతో భిక్ష వడ్డించారు.



## అయ్యప్పస్వామి మహాపడి పూజలో... అందాల శ్రీరాములు

**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**



మహేశ్వరం నియోజకవర్గం అమీర్ పేట గ్రామంలో బీజేపీ సీనియర్ జాతీయ నాయకులు పాపయ్య గౌడ్ గురుస్వామి నిర్వహించిన మహాపడి పూజలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి తో కలిసి

మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందాల శ్రీరాములు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గురుస్వాముల ఆశీస్సులు తీసుకున్నారు.

## దివిస్ లాబొరేటరీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**చౌటుప్పల్ వార్త మిర్రర్ :**

చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం గ్రామంలో దివిస్ లబోరేటరీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని డీ హెచ్ ఎం ఓ మల్లికార్జునరావు,సర్పంచ్ పారిజాత గోపాల్ ప్రారంభించడం జరిగింది.సర్పంచ్ పారిజతగోపాల్ మాట్లాడుతూ దివిస్ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగకరమని,గ్రామస్థుల ఆరోగ్యం కోసం పాటుపడుతున్న దివిస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.సుమన్ కళ్యాణ్, డా.అశ్విన్ వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో దివిస్ ఇంచార్జ్ వల్లూరి వెంకట రాజు,సాయికృష్ణ,సత్యనారాయణ, వైద్యసిబ్బంది,ఏ ఎం ఎం,ఆశావర్కర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం



### కేసీఆర్ పాలన అంతమయ్యే రోజులు దగ్గరపడ్డాయి రాచకొండ భార్గవ్

**చౌటుప్పల్,వార్త మిర్రర్:**

తెలంగాణ కాంగ్రెస్ వ్యూహకర్త, సోషల్ మీడియా వార్ రూమ్, కార్యాలయం పై పోలీసుల దాడి, సీజ్ చేయడం పట్ల టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు చౌటుప్పల్ మండల కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. అనంతరం రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ నియంతృత్వ పాలన నడుస్తుందని,త్వరలోనే ప్రజలు బుద్ధిచెప్తారన్నారు.వ్యక్తుల స్వేచ్ఛను హరిస్తూ రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్న కేసీఆర్ కి త్వరలోనే చెంపపెట్టు లాంటి సమాధానం చెప్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ముప్పిడి సైదులు గౌడ్, లందగిరి భీమయ్య, మల్కాపురం నరసింహ, ఎస్.కె జానీ, బోయ దేవేందర్, ఊదరి నరసింహ, చెరుకు లింగస్వామి, ఊదరీ శ్రీనివాస్ మహేష్, పర శ్యామ్, గౌస్ ఖాన్, డాకోజి సతీష్, ఎర్రగాని నవీన్, ఎర్ర గౌతం, గణేష్, నగేష్, కిట్టు, సాయి, తేజ, కిషోర్, తదితరులు పాల్గొన్నారు,

## ఢిల్లీ బయలుదేరిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి




**అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 14**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీగా ఆవిర్భవించి, దేశ రాజధాని ఢిల్లీలో భారాస జాతీయ కార్యాలయాన్ని ఈరోజు ప్రారంభించుకోనున్న శుభ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి, భారాస అధ్యక్షుడు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఢిల్లీలో చేసే రాజ శ్యామల యాగం, కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్ర లైబ్రరీ పిటిషన్ కమిటీ సభ్యులు. రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఈరోజు ఉదయం ఢిల్లీకి బయలుదేరారు ఢిల్లీకి వెళ్తున్న శంషాబాద్ విమానాశ్రయం సందడిగా మారింది. ఉద్యమ పార్టీ నుంచి అధికార పార్టీగా మారి, ఇపుడు జాతీయ పార్టీగా అవతరించనున్న సందర్భంగా తెలంగాణ నేతలు విజయ సంకేతం చూపుతూ ఉత్సాహంతో దేశ రాజధానికి బయలుదేరారు.

## వైభవంగా అయ్యప్ప మండల పూజా



**దేవరకొండ డిసెంబర్ 14 వార్త మిర్రర్**

దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం మండల పూజా కార్యక్రమాలు గురుస్వాముల శ్రీ చిలువేరు చంద్రమౌళి స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈసందర్భంగా స్వామివారికి అభిషేకం దాతలు మారుపాకల సురేష్ గౌడ్ స్వామి, బొంగు చెన్నకేశవ గౌడ్ స్వామి పంచామృత అభిషేకాలు చేశారు. విఘ్నేశ్వరుని పూజ,పద్మావతి శ్రీ వేంకటేశ్వరుని పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో దేవరకొండ పరిసర ప్రాంతాల్లో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. దేవరకొండ పట్టణంలో అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మార్మోగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి.

## ముడవత్ సాగర్ నాయక్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్

**దేవరకొండ డిసెంబర్ 14 వార్త మిర్రర్ :**



దేవరకొండ మండలం కట్టకొమ్ము తండ గ్రామపంచాయతీ కి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు ముడవత్ సాగర్ కి ఇటీవల పెరాలసిస్ బారిన పడ్డారు.

విషయం తెలుసుకున్న బాలు నాయక్ స్వగృహానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని వారికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు సిరాజ్ ఖాన్, నేరేడుగొమ్ము కార్యనిర్వాహక అధ్యక్షులు పాపా నాయక్, డిండి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లక్పతి నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు పాండు నాయక్, తదితరులు పాల్గొన్నారు

## దేశ రాజకీయాల్లో కేసీఆర్ జిమ్మిక్కులు పని చేయవు



**బీజేపీ రాష్ట్ర నేత కొలన్ శంకర్ రెడ్డి**

**రంగారెడ్డి, వార్త మిర్రర్:**

దేశ రాజకీయాలను ముఖ్యమంత్రి కేసీఆర్ జిమ్మిక్కులు పనిచేయవని మాహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం, బీజేపీ రాష్ట్ర నేత, సింగల్విండో మాజీ

చైర్మన్,

కొలన్ శంకర్ రెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ చేపట్టిన 5 వ విడత ప్రజా సంగ్రామయాత్ర చొప్పదండి నియోజకవర్గపరిధిలో కొనసాగుతుండగా,కొలన్ శంకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో దేశంలో రానున్నది బిజెపి ప్రభుత్వమే నని అన్నారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి కేంద్రం లో మళ్ళీ బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పడాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వ అవినీతి పాలనను చూసి ప్రజలు క్షమించుకుంటున్నారని విమర్శించారు. బండి సంజయ్ చేపడుతున్న ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజల నుంచి లభిస్తున్న అనూల్య స్పందన చూస్తుంటే, రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని కొలన్ శంకర్ రెడ్డి అన్నారు.

## సివిల్ సప్లైస్ హమాలి కార్మికుల పెరిగిన రేట్ల ఒప్పంద జీవో విడుదల చేయాలి




### పల్లా దేవేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి డిమాండ్ జిల్లా వ్యాప్తంగా ఏఐటియుసి సమ్మె నిలిచిపోయిన బియ్యం రవాణా

**దేవరకొండ డిసెంబర్ 14 వార్త మిర్రర్**

సివిల్ సప్లై ఎమ్మెల్యే కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం పెరిగిన రేట్ల ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలని ఏఐటియుసి సివిల్ సప్లై హామాలిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఏఐటియుసి సివిల్ సప్లైస్ కార్పోరేషన్ హమాలీ వర్కర్స్ యూనియన్ సమ్మెను దేవరకొండ సివిల్ సప్లై గోడౌన్ ముందు సమ్మె ధర్నా నిర్వహించడం జరిగింది.ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సివిల్ సప్లై కార్పొరేషన్ కార్మికుల వేతన ఒప్పందం డిసెంబర్ 2021 తో ముగిసిన జనవరి ఒకటో తేదీ నుండి నూతన ఒప్పందం అమల్లోకి రావలసి ఉన్న నేటికీ ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆయన అన్నారు. యూనియన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై కార్పొరేషన్ పైన ఒత్తిడి చేసిన సందర్భంలో గత ఆగస్టు నెలలో రాష్ట్ర కమిషనర్ కార్యాలయంలో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో చర్చలు జరిగి ఒప్పందం కుదిరింది. కుదిరినటువంటి ఒప్పందం జీవో రూపంలో రావలసిన 4 నెలలుగా జీవో ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేయడానికి నివసిస్తూ నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె ప్రారంభమైందని అన్నారు. కావున ప్రభుత్వం ఇప్పటికైనా ఒప్పుకున్న ప్రకారం జీవో విడుదల చేసి సమ్మె విరమింప చేయాలని కోరారు నిత్యవసర సరుకులు ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నే హమాలీల రేట్లు పెంచకుండా తాత్సారం చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. హామాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో విడుదల చేసే వరకు సమ్మె నిరవధికంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి డివిజన్ అధ్యక్షులు నూనే వెంకటేశ్వర్లు సివిల్ సప్లై హమాలి యూనియన్ నాయకులు ఎల్లయ్య,అంజి, గణేశ్,మహేష్,శ్రీను,రమేష్,శివ,అనిల్, వెంకటేశ్,నగేష్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో హెలికాప్టర్ కు పూజలు



**యాదాద్రి వార్త మిర్రర్.**

మహారాష్ట్ర మాజీ గవర్నర్ బిజెపి సీనియర్ నాయకులు సిహెచ్ విద్యాసాగర్ రావు కొనుగోలు చేసిన హెలికాప్టర్ కు యాదాద్రి టెంపుల్ సిటీ హెలిపాడ్ వద్ద ప్రత్యేక పూజలు చేశారు

# ఢిల్లీ గడ్డమీద గులాబీ జెండా రెపరెపలు

**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, వ్యవస్థాపక అధ్యక్షుడు కెసిఆర్ ఢిల్లీలోని సర్దార్ పటేల్ రోడ్డు చానాక్యపురిలో బిఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయమును ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొన్నడానికి వెల్లిన మాజీ మహేశ్వరం శాసనసభ్యులు తీగల కృష్ణా రెడ్డి, టిఆర్ఎస్ మాజీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంటెస్టడ్ ఎమ్మేల్యే కొత్త మనోహర్ రెడ్డి, బడంగ్ పేట్ నాయకులు బొల్లారం వెంకట్ రెడ్డి, యాతం బాల్ రాజ్ యాదవ్ కోల శ్రీనివాస్ జి. సంతోష్ ముదిరాజ్ మహేశ్వరం నాయకులు మహేశ్వరం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్ పార్టీ మర్కట్ కమిటీ సభ్యుడు మాదారం అంజనేయులు గౌడ్ రాఘవేందర్ తదితరులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి తరపున కెసిఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో బిఆర్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు చేసి 14 సంవత్సరాలు పాటుగా సుదీర్ఘ పోరాటం చేసి సకలజనులను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా ఉన్నాయిని తెలంగాణ పథకాలు దేశంలో అమలు కావాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమని, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు సీనియర్ నాయకులు కెసిఆర్ పక్షాన ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజానీకం కెసిఆర్ కి అండగా ఉండి కుల మత రాజకీయాలు చేసే పార్టీ లను చరమగీతం పాడాలని ఆ సమయం బిఆర్ఎస్ తో అసన్న మైనదని అన్నారు. దేశంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ పాలు ఉత్పత్తుల ధరలు పెంచి సామాన్యుల నడ్డివిడుస్తున్నారని పాండురంగా రెడ్డి అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో భారతదేశ రాజకీయాల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో విప్లవాత్మక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి




తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల దీవెనలు పొందిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని రైతులు సంక్షేమమే తనధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్నారు అని అన్నారు. స్వాతంత్రం వచ్చాక తెలంగాణలో ఇంత అభివృద్ధి ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేదని భారతదేశ రాజకీయాలలో బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ నేతృత్వంలో అన్ని రాష్ట్రాలలో విస్తరించాలని కెసిఆర్ సేవలు దేశ ప్రజలందరికీ ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నాను అనిఅన్నారు.

## దేశ రాజకీయాల్లో అపూర్వఘట్టం ఆవిష్కృతమైంది



### బిజెపి నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్

**యాదాద్రి వార్త మిర్రర్**

దేశంలో గుణాత్మక మార్పు కోసం నడుంకట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ నేడు ఢిల్లీలో పార్టీ జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించారు. బిఆర్ఎస్ పార్టీ పూజా కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు తో బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# డ్రమ్ సీడర్ పని విదానం పై రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ అధికారులు

**వార్తా మిర్రర్ పెబ్బేరు ...** పెబ్బేర్ మండలంలోని సూగూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యాసంగిలో వరి పంటలను డ్రమ్ సీడర్ విధానంలోవరి విత్తనాలు వేసుకొనే విదానం పై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ ముఖ్యంగా ఈ యాసంగిలో వరి పంటను డ్రం సీడర్ విధానంలో విత్తుక్కోవడం ద్వారా అనేక లాభాలు ఉంటాయని ముఖ్యంగా నారు ఖర్చు మరియు నారు పెంపకం మరియు నాటే సమయం అదేవిధంగా ప్రధాన సమస్య అయినటువంటి నాటు కూలీలు ఖర్చులు కూడా తగ్గించుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. సంవత్సరం ప్రత్యేకంగా యాసంగిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఈ డ్రమ్స్ సీడర్ విధానాలను సూగూర్ గ్రామానికి రావడం జరిగిందని అన్నారు. భాగంగా డ్రమ్స్ సీడర్ వరి విత్తనాలు వేసుకున్న రైతులు వ్యవసాయ అధికారులతో మరియు గ్రామ సర్పంచ్ దగ్గర పేరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. డ్రమ్ సీడర్ విధానంలో వరి విత్తనాలు మండే కట్టుకొని తెల్ల మూతి బయటికి వచ్చిన తర్వాత విత్తనాలను డ్రమ్ సీడర్ లో వేసుకొని పొలంలో వితుక్కుంటూ సరిపోతుందని వ్యవసాయ అధికారులు తెలియజేశారు. ఈ పద్ధతులు విత్తడం ద్వారా తెగుల బెడద తక్కువగా ఉంటుందని మరియు మొక్కకు మొక్కకు 20 సెంటీమీటర్ల దూరం ఉండడం ద్వారా గాలి ప్రసరణ బాగా జరిగి అధిక పిలకలు రావడం కూడా జరుగుతుందని వ్యవసాయ అధికారులు సూచనలు ఇచ్చారు



కావాల్సిన సమాచారం కొరకు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శైలజ కురుమూర్తి, గ్రామ సర్పంచ్ పెద్ది వెంకటస్వామి, ఏఈఓ బిందు, రైతుబంధు సమితి అధ్యక్షులు వెంకటయ్య, గ్రామ రైతులు నాగరాజు, హుస్సేన్, వెంకటస్వామి, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన పిఎస్ డాన్స్ మాస్టర్ ప్రభు శంకర్




**ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 14**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో పిఎస్ డాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ ప్రభు శంకర్ ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి వారు చేస్తున్న సేవ కల్వకుర్తి నియోజకవర్గం లోని అత్యున్నత స్థానంలో నిలిచిందని పిఎస్ డాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ ప్రభు శంకర్ తెలిపారు మరి ఒకసారి ఐక్యత ఫౌండేషన్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు

# కేసీఆర్ కు ఓటమి భయం పట్టుకుంది

- -కాంగ్రెస్ పార్టీ వార్ రూం పై దాడి అప్రజాస్వామికం
- -జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్
- -జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన, దిష్టి బొమ్మ దహనం

**ఖమ్మం,** కెసిఆర్ కు ఓటమి భయం పట్టుకుందని అందుకే కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్ పైదాడి చేయించారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయం పై దాడికి నిరసన గా టీపీపీసీ ఆదేశానుసారం ఖమ్మం జిల్లా కేంద్రంలో బుధవారం నిరసన కార్యక్రమం, సీఎం కేసిఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ విధానపరమైన నిర్ణయాలు తీసుకుని అక్కడి నుండి వాటిని అమలు చేసే కార్యాలయం.అలాంటి వార్ రూం లో కి పోలీసులు దౌర్జన్యం గా ఎలా ప్రవేశిస్తారని ప్రశ్నించారు. అంతే కాకుండా వార్ రూం లో ఉన్న హార్డ్ డిస్క్ లను దొంగిలించారని అన్నారు. ఏదైనా తప్పు జరిగి ఉంటే ఫిర్యాదుకు సంబధించిన కాఫీ కానీ ఎఫ్ ఐ ర్ కాఫీ తో తీసుకు రావాలని అదేమీ లేకుండా కిరాయి గుండాల మాదిరి పోలీసులు కాంగ్రెస్ వార్ రూమ్ పై దాడి చేసి డేటాను ధ్వంసం చేయడం సిగ్గు చేటని అన్నారు. సునీల్ కనుగోలు వ్యూహాలతో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతున్నదనే స్వార్థంతో తన పై దాడికి పాల్పడ్డారని విమర్శించారు. ప్రశ్నించే వారి పై దాడులకు పాల్పడటం కేసిఆర్ కు పరిపాటి అయిందని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై విలువైన సమాచారం సేకరించిందని పార్టీ వార్ రూం పై దాడి చేశారని మండిపడ్డారు. కెసిఆర్ బహిరంగ సభలో ప్రతిపక్ష నాయకులను




సన్నాసులు దద్దమ్మలు అన్నప్పుడు పోలీస్ యంత్రాంగం చెవులు మూసుకుందా అని ఫైర్ అయ్యారు.

నగర కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వార్ రూం దేవాలయం తో సమానం అని అలాంటి కార్యాలయం పై పోలీస్ డ్రెస్ లో ఉన్న టిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేయడం అనైతికమని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనుమరుగవుతుందనీ ప్రశ్నించే వారి గొంతు నొక్కడం, దాడి చేయడం దారుణమని అన్నారు. రాష్ట్ర ప్రజలు జరిగేదంత చూస్తున్నారని కెసిఆర్ కు రాజకీయ సన్యాసం తప్పదని హెచ్చరించారు. అనంతరం టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛ హక్కును కాలరాస్తున్నారని అన్నారు. ధనికంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి విమానాల కొనుగోలు చేసి బీఆర్ఎస్ పేరుతో కెసిఆర్ కుటుంబం ఢిల్లీ షికారులు చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్ ఎంతో పవిత్రమైనదని అలాంటి కార్యాలయం పై దాడి చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. దీనికి బిఆర్ఎస్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతిచంద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూర రవిశంకర్, మద్ది వీరారెడ్డి,బోజెడ్ల సత్యనారాయణ, గజ్జెల్లి వెంకన్న, , నగర మైనారిటి అధ్యక్షులు అబ్బాస్,నగర బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, యస్ కె జహీర్,ఏలూరి రవికుమార్, కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్, గౌస్, మహమూద్, ముజాహిద్దీన్, దామా స్వరూప, ఏలూరి రజని, యస్ కె లాల్ బి, ఇబ్రహీం,బాబూరావు, నాగభూషణం తదితర నాయకులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర/హర్ష హృదయాలయ ఆసుపత్రిలో అత్యంత అరుదైన శస్త్ర చికిత్స




ఖమ్మం, న్యూస్) ఖమ్మంలోని వెంకటేశ్వర హాస్పటల్ లో అత్యంత అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించినట్లు డాక్టర్ పేర్ల హర్ష తేజ తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ప్రప్రథమంగా మెదడు స్ట్రోడ కారణమయ్యే కెరోటిడ్ ఆర్ట్ బ్లాక్ (కెరోటిడ్ ఆర్ట్ర సన్నబడిపోవడం) అనే వ్యాధికి కెరోటిడ్ ఆర్ట్ అంజియోప్లాస్టి (స్టంట్) వేశామని, ఈ మేరకు ఖమ్మంలోని వెంకటేశ్వర ఆసుపత్రిలో బుధవారం సాయంత్రం జరిగిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ హర్షతేజ వివరించారు. ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెంకు చెందిన 58 ఏళ్ల సత్యనారాయణ అనే వ్యక్తికి రెండు నెలల నుండి కుడి చేతి శక్తిని కోల్పోవడం, తిరిగి రావడం జరుగుతోంది. దీంతో ఖమ్మం నగరంలోని మయూరిసెంటర్లో ఉన్న డాక్టర్ పేర్ల హర్ష తేజ(గోల్డ్ మెడలిస్ట్ సిఎంసి వెల్లూరు)ని సంప్రదిం చగా సదరు రోగికి సిటీ నెక్ ఆంజియో తీపించారు. కెరోటిడ్ ఆర్ట్రీలో 90 శాతం బ్లాక్ ను గుర్తించారు. ఈ స్టంట్ వేసేటప్పుడు మెదడు లో మళ్ళీ స్ట్రోక్ రాకుండా ఎంబో షీల్డ్ అనే నూతన పరికరాన్ని ఉపయోగించి రోగికి ఏ విధమైన హానీ జరుగకుండా, ఓపెన్ ఆపరేషన్ అవసరం లేకుండా స్టంట్ వేసినట్లు తెలిపారు. ఆపరేషన్ చేసిన అరగంటలోనే రోగి మళ్లీ నడిచాడని ,ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇలాంటి నూతన సదుపాయాల వల్ల రోగి వారం రోజుల పాటు ఆసుపత్రిలో అడ్మిట్ చేసే అవసరం లేకుండా, హైదరాబాద్ వంటి నగరాల్లో అయ్యే ఖర్చు కంటే అతి తక్కువ ఖర్చుతో వెంకటేశ్వర హాస్పటల్లో ఈ చికిత్స నిర్వహించినట్లు తెలిపారు.ఈ ఆసుపత్రిలో ఐవియుఎస్/ రొటాబ్లేషన్ ప్రైమరీ, పెరిఫెరల్ యాంజియోప్లాస్టీ ,కెరోటిడ్ యాంజియోప్లాస్టీ,ఐవిఎల్, పేస్ మేకర్స్/ ఎడిడ్ సదుపాయలు ఉన్నాయని వైద్యులు హర్షతేజ తెలిపారు. కార్పొరేట్ స్థాయి, అత్యాధునిక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ పేర్ల ఆదిశంకర్, డాక్టర్ పేర్ల శోభాదేవి కోరారు.

# జగిత్యాల జిల్లా లో హత్య కుట్రను భగ్నం చేసిన కోరుట్ల పోలీసులు



జగిత్యాల జిల్లా: ప్రతినిధి
డిసెంబర్ 14(న్యూస్ తెలంగాణ)
గత 20 రోజుల క్రిందట కోరుట్ల మం. పైడిమడుగు, రాయికల్ కి చెందిన కొంతమంది వ్యక్తులను హత్య చేయుటకు కోరుట్ల మండలానికి చెందిన 5గురు వ్యక్తులు పన్నిన కుట్ర కేసును భగ్నం చేసిన కోరుట్ల పోలీసులు.,

కోరుట్ల సీఐ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ కోరుట్ల మం. పైడిమడుగు గ్రామంలో ఆర్.ఎం.పి వృత్తి నిర్వహిస్తున్న ధనకంటి సంపత్ (35) అనే వ్యక్తికి అతని బావమరిది అయిన రాయికల్ లో వ్యాపారం నిర్వహిస్తున్న జగిత్యాల మం. కన్నాపూర్ గ్రామానికి చెందిన సంకోజి విష్ణువర్ధన్ కు మధ్య కొన్ని ఆర్థిక లావాదేవీలు వున్నాయి., నిందితుడు సంపత్, విష్ణువర్ధన్ యొక్క కుటుంబ విషయాల్లో సైతం తల దూర్చుతూ ఉండేవాడు. ఈ క్రమంలో నిందితుడు సంపత్, విష్ణువర్ధనును అడ్డు తొలగిస్తే అతని ఆస్తి మరియు అతని కుటుంబం పై పట్టు సాధించవచ్చని దురాలోచన కలిగి విష్ణువర్ధన్ తర్వాత విష్ణువర్ధన్ బావమరిది అయినా అజయ్ తనకు అడ్డుగా నిలుస్తాడని భావించి విష్ణువర్ధన్ తో పాటు అజయ్ ని సైతం అడ్డు తొలగించాలని నిర్ణయించుకునీ, ఈ క్రమంలో గతంలో సంపత్, విష్ణువర్ధన్ కి కొన్ని ఇంజక్షన్స్ ఓవర్డోస్ ఇచ్చాడు,మరియు విష్ణువర్ధన్ కుటుంబ సభ్యులతో సైతం అసభ్యకరంగా ప్రవర్తించినాడని విష్ణువర్ధన్ అనుమానించినాడు., ఈ క్రమంలో విష్ణువర్ధన్ తన చిట్టి డబ్బులు సంపత్ దగ్గర ఉండటం వలన సంపత్ వద్దకు పైడిమడుగు గ్రామనికి వచ్చి వెళ్లే క్రమంలో అతన్ని ఎవరో వెంబడిస్తున్నట్లు అనుమానించి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టిన పోలీసులు ఈ క్రింది విషయాలను వెలుగులోకి వచ్చాయి, నిందితుడు సంపత్ తన బావమరిది విష్ణువర్ధన్ తో గల ఆర్థిక లావాదేవీలు కుటుంబ విషయాలు మనసులో పెట్టుకొని విష్ణువర్ధన్ తో పాటు అజయ్ ను మరియు పైడిమడుగు గ్రామానికి చెందిన తన డాక్టర్ వృత్తికి అడ్డుగా నిలుస్తున్నాడని భావించిన వేరొక ఆర్.ఎం.పి డాక్టర్ రాజేందర్ ను హత్య చేయించి అడ్డు తొలగించుటకు నిర్ణయించుకొని ఇట్టి విషయం తన స్నేహితుడు అయిన మరొక నిందితుడు పైడిమడుగు గ్రామానికి చెందిన శేఖర్ తో చర్చించి గత నెల ఇరువురు కలిసి గతంలో ఒక అత్యాయత్నం కేసులో నిందితుడు అయినా ఆకుల అశోక్ వద్దకు వచ్చి పై ముగ్గురిని చంపడానికి బేరం మాట్లాడగా సదరు అశోక్ తన స్నేహితుడు అయినా కోరుట్ల పట్టణానికి చెందిన విత్తనాల నాగరాజును పిలిపించుకొని అశోక్, నాగరాజు ,సంపత్, శేఖర్లతో పై ముగ్గురిని అనగా విష్ణువర్ధన్, అజయ్ మరియు రాజేందర్ లను హత్య చేయుటకు రూపాయలు 14,00,000/- రూపాయలు సుపారి మాట్లాడుకోన్నారు,. అందుకు సంపత్ మొదటగా ఆర్ఎంపీ రాజేందర్ ను హత్య చేయుటకు నాలుగు లక్షలు ఆ తర్వాత మరో ఇద్దరినీ హత్య చేయుటకు ఒప్పందము కుదుర్చుకొని మొదటగా 1 లక్ష రూపాయలు అడ్వాన్స్ ఇచ్చుటకు ఒప్పుకోనైనది. సంపత్ తన ఒప్పుకున్న డబ్బు ఇచ్చుటలో జాప్యం జరిగినది. ఈ క్రమంలో తేదీ : 05 -12-2022 రోజున రాత్రి సమయంలో నిందితుడు అశోక్ పైడిమడుగు గ్రామానికి చెందిన గతంలో ఒక హత్య కేసులో నిందితుడు అయినా మేదిని శ్రీకాంత్ ను సంప్రదించి అశోక్ మరియు శ్రీకాంతులు రాజేందర్ ఇంటి వద్దకు వెళ్లి రాజేందర్ ను పిలిచే క్రమంలో కొంతమంది గ్రామస్తులు అటుగా రాగా అక్కడి నుంచి వెళ్ళిపోయినారు. పోలీసులు విచారణ అనంతరం ఇట్టి కేసులో ఈ క్రింది నిందితులను అదుపులోకి తీసుకొని ఈరోజు కోర్టులో హాజరు పర్చనైనది.

1) దనక%శీ%టి సంపత్ చారి (తండ్రి) నారాయణ, 35 సం,, వడ్రంగి ,ఊరు, పైడిమడుగు, కోరుట్ల 2) క్యాతం శేఖర్ (తండ్రి) భూమానంధ%శీ% , 38 సం,, , పద్మశాలి ,ఊరు, పైడిమడుగు, కోరుట్ల
3) ఆకుల అశోక్ (తండ్రి) సాయిలు , 29 సం, గంగపుత్ర ,ఊరు, ఎస్మానిగుట్ట , కోరుట్ల
4) విత్తనాల నాగరాజు (తండ్రి) పోతరాజు , 40 సం, గౌడ్ ,ఊరు, ఇందిరా రోడ్డు , కోరుట్ల
5) మేదిని శ్రీకాంత్ (తండ్రి) బాబయ్య , 28 సం , మాల ఊరు,పైడిమడుగు, కోరుట్ల

మరియు పోలీసు వారు పై నిధుల వద్ద నుండి నేరక్రమంలో ఉపయోగించిన 4 సెల్ ఫోన్లు, 2 కార్లు మరియు 1 మోటార్ సైకిల్ చేసుకున్నారు. ఇట్టి కేసును చేదించి నిందితులను స్వల్పకాలంలో అరెస్టు చేసి ముగ్గురు వ్యక్తులకు ప్రాణహాని కలగకుండా చట్టరీత్యా చర్యలు తీసుకున్న కోరుట్ల సీఐ రాజశేఖర్ రాజు, ఎస్సైలు సతీష్, శ్యామ్ రాజ్ , మేడిపల్లి ఎస్ఐ సుదీర్ రావు, కథలాపూర్ ఎస్సై రామచందర్ గౌడ్ మరియు సిబ్బంది హాలీం, విజయ్, సత్తయ్య ఎల్లయ్య, శ్రీధర్,సాగర్ లను మెట్పల్లి డిఎస్పి రవీందర్ రెడ్డి, జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ లు అభినందించినారనీ తెలిపారు

# కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ రవి గుగులోతు

జగిత్యాల జిల్లా: ప్రతినిధి
డిసెంబర్ 14(న్యూస్

%--% జగిత్యాల: నూతన కలెక్టర్ కార్యాలయంతో పాటు ,ఆవరణ ,పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రవి అన్నారు. కార్యాలయానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లను చేయాల్సిందిగా ఆయన అన్నారు.

బుధవారం నూతన కలెక్టర్ కార్యాలయం లోని తన చాంబర్లో నూతన కలెక్టర్ కార్యాలయం భద్రత, శానిటేషన్, ఎలక్ట్రిసిటీ తదితర అంశాలపై ఏర్పాటు చేసిన కమిటీలతో రెవెన్యూ ఆదనపు కలెక్టర్ బిఎస్సి లత తో కలిసి ఆయన సమీక్షించారు.

నూతన కలెక్టర్ కార్యాలయంలో భద్రత కోసం అవసరమైన సీసీ కెమెరాల ఏర్పాటు, పోలీస్ భద్రత,సెక్యూరిటీ గార్డుల నియామకం విషయమై అవసరమైన ప్రణాళిక రూపొందించాలని సంబంధిత కమిటీకి సూచించారు.

నూతన కలెక్టరేట్ లోని జిల్లా కార్యాలయాలకు అవసరమైన విద్యుత్ మీటర్ల ఏర్పాటు ,విద్యుత్ నిర్వహణ బాధ్యతలను చూడాలని వివిధ శాఖ అధికారులు కు ఆదేశించారు.

అదేవిధంగా నూతన కలెక్టర్ కార్యాలయానికి అవసరమైన తాగునీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులకు ఆదేశించారు. కార్యాలయంలోని టాయిలెట్స్, పరిసరాలు ఎల్లప్పుడు శుభ్రంగా ఉండేలా ప్రణాళిక తయారు చేయాలని శానిటేషన్ కమిటీని



కోరారు. గార్డెన్ ,మొక్కల సంరక్షణను ఎప్పటికప్పుడు చెట్లకు నీరు పోయడం వంటి వాటికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అన్నారు.

కార్యాలయంలోని అన్ని జిల్లా కార్యాలయాలకు ఇంటర్నెట్ సౌకర్యం,సైబర్ సెక్యురిటీ చూడాలని ఆదేశించారు.కార్యాలయంలో క్యాంటీన్ ఏర్పాటు పై చర్చించారు.

అదునపు కలెక్టర్ బిఎస్ లత ఆర్డిఓ మాధురి వివిధ శాఖ జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# రైతుల ఇబ్బందులు గుర్తించి అధికారులు ఐకెపి ద్వారా ఆరెగూడెం గ్రామంలో

### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని రైతుల విజ్ఞప్తి
### అన్నదాతల పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలి
### గ్రామ సర్పంచ్ దొనకొండ రామకృష్ణ

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేయవలసి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు త్రివర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సర్పంచ్ దొనకొండ రామకృష్ణ వెల్లడించారు.

గ్రామ రైతులు అందరూ కలిసి బుధవారం గ్రామ సర్పంచి కలవడం జరిగింది.గ్రామ సర్పంచ్ తో పాటు రైతులందరూ కలిసి అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.సకాలంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వలన ఇబ్బందులు గురవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మా గ్రామంలో నాయకులు అధికారులు స్పందించి ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని



కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దొనకొండ రామకృష్ణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులతో కలిసి ఎమ్మెల్యే కందాళ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని చెప్పారు. ఈ విషయం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

# చీకట్లను చీల్చి చెండాడే కాంతిరేఖ బీఆర్ఎస్ పార్టీ




- తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- ఢిల్లీలో జరిగిన బీఆర్ఎస్ జాతీయ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి పువ్వాడ

దేశంలో నెలకొన్న కటిక చీకట్లను చీల్చి చెండాడే కాంతి రేఖ భారత రాష్ట్ర సమితి పార్టీ అని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీలో సీఎం కేసిఆర్ చేతుల మీదుగా జరిగిన బీఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

దేశంలో ఒక ప్రాంతీయ పార్టీ జాతీయ పార్టీగా అవతరించి, దేశ రాజధాని ఢిల్లీలో కార్యాలయాన్ని ప్రారంభించుకోవటం ఇదే ప్రథమం అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ గడ్డపై నుంచి భారత రాష్ట్ర సమితి అవతరించి చైతన్య వీచికై, జాగృత జాడగా మారి దేశ సేవకు కంకణం కట్టుకుందన్నారు.

సకల వర్గాల ప్రజలకు అవసరమైన సమగ్ర పరిపాలన ఎజెండాతో సీఎం కేసిఆర్ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నెలబెట్టారని అదే ప్రామాణిక పరిపాలనా దక్షతతో దేశాన్ని ప్రగతి పథంలో నడుపగలరని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెప్పారు. కేసీఆర్‌కు మన దేశం మీద ఉన్న అవగాహన, ఆయన రాజనీతిజ్ఞత, దార్శనికత, నాయకత్వ పటిమ, నిబద్ధత, సమర్థత, సంస్థాగత, నిర్మాణాత్మక ప్రణాళికలు కచ్చితంగా దేశానికి దిశానిర్దేశాలు అవుతాయన్నారు.

ముందుగా హైదరాబాద్ లోని శంషాబాద్ విమానాశ్రయం నుంచి విమానంలో మంత్రి పువ్వాడ బుధవారం ఉదయం ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. మంత్రితో పాటు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఉన్నారు. అనంతరం ఢిల్లీ చేరుకున్న మంత్రికి విమానాశ్రయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, గొల్లపూడి హరికృష్ణ, మోరంపూడి సాయికృష్ణ, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి సాదర స్వాగతం పలికారు. తిరిగి బుధవారం రాత్రి హైదరాబాద్ కు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పయనమయ్యారు.

# ఎర్రజెండాతోనే ప్రజల సమస్యలకు పరిష్కారం




## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు

మధిర,డిసెంబర్ 14( న్యూస్):

ఎర్రజెండాతోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికై భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)తెలంగాణ రాష్ట్ర,ఖమ్మం జిల్లా సమితి పిలుపునిచ్చిన నేపథ్యంలో బుధవారం మధిర తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ,టిఆర్ఎస్ (బిఆర్ఎస్) ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఎనిమిదేళ్లు అవుతున్న నేటికీ ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోవటం టిఆర్ఎస్ ప్రభుత్వ అసమర్థ పాలనే కారణమని దుయ్యబట్టారు.అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఇండ్లస్థలాలు,పోడు భూముల పట్టాలు,రేషన్ కార్డులు,వెంటనే మంజూరు చేయాలన్నారు.రాష్ట్రంలో కనీసం సొంత ఇళ్ళు లేని వారు సుమారు 20 లక్షలమందికి పైగా ఉన్నారని బెజవాడ రవిబాబు విమర్శించారు.కరోనా అనంతరం అనేక మంది ఉపాధి అవకాశాలు కోల్పోయారన్నారు.వచ్చే ఆర కొర ఆదాయంతో అద్దె ఇళ్ళలో నివశిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.అర్హులైన వారందరికి డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు,ఇళ్ళస్థలాలు వెంటనే కేటాయించాలని.ధరణి పోర్టల్లో లోసుగుల వలన తమ భూములు నమోదు కాక, సకాలంలో రుణమాఫీ అమలు కానందున రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు.విద్యా,వైద్యం అందరికీ అందుబాటులో లేదని విద్యవైద్యం అందరికీ అందుబాటులోకి తీసుకు రావాలన్నారు.పోడు సాగు దారులకు ప్రభుత్వం హామీ ఇచ్చినా సర్వేలో పారెస్ట్ అధికారులు ఆటంకం కల్పిస్తున్నారని ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సర్వే నిర్వహించాలన్నారు.ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన దళిత బంధు కొందరికే పరిమిత మవుతున్నది.అర్హులైన దళితులందరికీ దళిత బంధు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే బి.సి. బంధు,గిరిజ బంధు ప్రకటించి అమలు చేయాలన్నారు.అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేయాలని,అర్హులై పేదలందరికీ ఆసరా ఫించన్లు మంజూరు చెయ్యాలన్నారు. అలాగే ఫించన్లు ప్రతినెల మొదటి వారంలోనే ఇవ్వాలన్నారు.అనంతరం తహసిల్దార్ కు తదితర డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వుట్ల కొండలరావు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి చావా మురళీకృష్ణ,పంగ శేషగిరిరావు,పెరుమళ్ళపల్లి ప్రకాష్ రావు,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్,తలారి రమేష్,శిలువేరు శ్రీనివాసరావు,ఎస్ కే కొండ,చెరుకూరు వెంకటేశ్వరరావు,మంగళగిరి రామాంజనేయులు,వుట్ల కామేశ్వరరావు,వుట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేరు మారిస్తే జాతీయపార్టీ అయిపోదు!



భారత్ లో బహుళ రాజకీయ పార్టీల వ్యవస్థ అమల్లో ఉంది. ప్రజాప్రతినిధుల చట్టం 1951లోని సెక్షన్ 29ఏ(5) దేశంలో రాజకీయపార్టీల గురించి వివరిస్తుంది. దీని ప్రకారం దేశంలో ప్రధానంగా మూడు రకాల పార్టీలు మనుగడలో ఉంటాయి. అవి జాతీయ పార్టీలుగా, రాష్ట్ర పార్టీలుగా, ఎన్నికల సంఘం వద్ద గుర్తింపు సాధించిన పార్టీలుగా రాజకీయ క్షేత్రంలో పని చేస్తుంటాయి. ఎన్నికల సంఘం వద్ద నమోదై అధికారికంగా గుర్తింపు పొందని పార్టీలు కూడా ఎన్నికల్లో పోటీ చేస్తుంటాయి. ఒక పార్టీ జాతీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే ఆషామాషీ వ్యవహారం కాదు. పదేళ్ల క్రితం ప్రారంభించిన ఆమ్ ఆద్మీ పార్టీయే ఇప్పటికీ జాతీయ పార్టీగా గుర్తింపు పొందలేదు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ లాంటి మహామహులు కూడా తమను తాము దేశ నేతలుగా ప్రచారం చేసుకోలేదు. ఫ్లెక్సీలు పెట్టించుకుని, ప్రసార మాధ్యమాల్లో ప్రకటనలు ఇచ్చుకున్నంత మాత్రం 'దేశ్ కీ నేత'లైపోరు, జాతీయ పార్టీలు రాత్రికి రాత్రి పుట్టుకు రావు. ఇటీవల తెలంగాణలో పేరు మాత్రమే మార్చుకున్న బీఆర్ఎస్ పార్టీ అప్పుడే జాతీయ పార్టీగా మారిపోయినట్లు, జాతీయ పార్టీగా దేశ రాజకీయాల్లో చక్రం తిప్పనున్నట్లు టీ(బీ)ఆర్?ఎస్ అనుకూల పత్రికలు, టీవీ ఛానళ్ళు బాకా ఊదడం పాత్రికేయ, జర్నలిజానికే మచ్చ తెచ్చేవిధంగా మారింది. ఒక పత్రిక అయితే ఏకంగా 'జాతీయ పార్టీగా టీఆర్ఎస్ అవతరణ' అని శీర్షికతో ప్రధాన వార్తను ప్రచురించింది.ఒక పార్టీని స్థాపించగానే (పేరు మార్చగానే) దానిని జాతీయ లేదా రాష్ట్ర పార్టీగా ఎన్నికల సంఘం గుర్తించిన రాజకీయ పార్టీగా పిలవటం కుదరదు. కేవలం ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం రిజిస్టరైన పార్టీగా మాత్రమే దాన్ని పరిగణిస్తారు. ఒక పార్టీ రిజిస్టర్ కావాలంటే కనీసం 100 మంది భారతీయ ఓటర్లు సభ్యులుగా ఉండాలి. తమది రాజకీయ పార్టీ అని, ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని స్పష్టంగా పేర్కొనాలి. జాతీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే కనీసం మూడు రాష్ట్రాలలో ఉన్న లోక్?సభ స్థానాల్లో ఒక్కో రాష్ట్రంలో కనీసం రెండేసి శాతం సీట్లలో విజయం సాధించాలి లేదా లోక్?సభకు లేదా రాష్ట్ర శాసన సభలకు జరిగిన జనరల్ ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాలలో నాలుగు లోక్సభ స్థానాలతో పాటు పోలైన ఓట్లలో కనీసం ఆరు శాతం ఓట్లు సాధించాలి. అలాంటి పార్టీ ఆ నాలుగు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలలో రాష్ట్ర పార్టీగా కూడా గుర్తింపును పొందే వీలుంటుంది. కనీసం నాలుగు రాష్ట్రాలలో రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందినా ఆ పార్టీని జాతీయ పార్టీగా ఎన్నికల సంఘం ప్రకటిస్తుంది. రాష్ట్ర పార్టీగా అధికారికంగా గుర్తింపు పొందాలంటే ఆ రాష్ట్రంలో అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో పోలైన ఓట్లలో కనీసం ఆరు శాతం ఓట్లు సాధించడంతోపాటు కనీసం రెండు అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించాలి, లేదా ఆ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో మొత్తం అసెంబ్లీ స్థానాల్లో కనీసం మూడు శాతం సీట్లు సాధించడం కానీ, మూడు అసెంబ్లీ స్థానాల్లో కానీ విజయం సాధించాలి. ఈ రెండింటిలో ఏది ఎక్కువగా ఉంటే దానిని పరిగణనలోకి తీసుకుంటారు. లోక్సభకు జరిగిన ఎన్నికల్లో ఆ రాష్ట్రంలో పోలైన ఓట్లలో ఆరు శాతం ఓట్లు సాధించడంతో పాటు కనీసం ఒక లోక్?సభ స్థానంలో విజయం సాధించాలి. లేదా ఆ రాష్ట్రంలో ఉన్న ప్రతి 25 లోక్ సభ స్థానాల్లో కనీసం ఒక లోక్?సభ స్థానం చొప్పున విజయం సాధించాలి. అయితే ఈ చట్టం ఇంకా మినహాయింపునిస్తూ ఆ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో పోలైన ఓట్లలో కనీసం ఎనిమిది శాతం కంటే ఎక్కువ ఓట్లు సాధించినా దానికి రాష్ట్ర పార్టీగా హోదాతో ఎన్నికల సంఘం గుర్తింపునిస్తుంది. జాతీయ ఎన్నికల సంఘం నుంచి జాతీయ పార్టీలుగా గుర్తింపు పొందినవి దేశంలో కేవలం ఏడు రాజకీయ పార్టీలు మాత్రమే. అందులో కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీతోపాటు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఆలిండియా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, బహుజన సమాజ్ పార్టీలున్నాయి. ఢిల్లీతోపాటు పంజాబులో అధికారాన్ని చలాయిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఇటీవల జరిగిన గోవా, గుజరాత్ ఎన్నికల్లో తన సత్తాను చాటుకున్నందున రాబోయే కాలంలో దానికి జాతీయ పార్టీగా గుర్తింపు వచ్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పదేళ్ల క్రితం ప్రారంభించిన ఆ పార్టీ ఎన్నో ఎన్నికల్లో ఢక్కామొక్కీలు తింటూ ఇప్పటికీ కొనసాగుతున్నా ఇంతవరకు జాతీయ పార్టీగా మాత్రం గుర్తింపు సాధించలేకపోయింది. అలాంటిది టీఆర్ఎస్ పేరు మార్చుకొని బీఆర్ఎస్ గా మారగానే జాతీయ పార్టీగా ఎలా అవతరించిందో ఆ మీడియా మిత్రులే సెలవివ్వాలి. సమాజానికి మార్గదర్శనం చేసే స్థానాల్లో ఉన్న వారు ముఖ్యంగా జర్నలిస్టులు విచక్షణ కోల్పోకుండా, ఉద్వేగాలకు గురి కాకుండా వాస్తవ విషయాలను ప్రజలకు చేరవేస్తే ఆ సమాజం సన్మార్గంలో పయనిస్తుంది.

శ్యామ్ సుందర్ వరయోగి

## తాగేసి వచ్చారా? అసెంబ్లీలో కస్సుమన్న సీఎం



**సరణ్:** బీహార్‌లోని సరన్ జిల్లా ఛాప్రా ప్రాంతంలో కల్తీ మద్యం తాగి సుమారు 20 మంది మృత్యువాత పడిన ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించగా, అసెంబ్లీని సైతం ఈ అంశం కుదిపేసింది. నితీష్ సర్కార్‌పై విపక్ష బీజేపీ ఎమ్మెల్యేలు బుధవారంనాడు విమర్శల దాడి చేయడంతో సీఎం ఓ దశలో సహనం కోల్పోయారు. "తాగేసి వచ్చారా?" అంటూ విపక్ష ఎమ్మెల్యేలపై విరుచుకుపడ్డారు.బీహార్‌లో 2016 నుంచి మద్యం అమ్మకాలపై నిషేధం అమలులో ఉన్నప్పటికీ కట్టుదిట్టంగా దానిని అమలు చేయడంలో సర్కార్ వైఫల్యమైందని, ఆ కారణంగానే తాజా మరణాలు సంభవించాయని విపక్ష నేత విజయ్ కుమార్ సిన్హా అసెంబ్లీలో నిలదీశారు. ప్రజలకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలంటూ పలువురు విపక్ష ఎమ్మెల్యేలు ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో నితీష్ ఆగ్రహానికి గురయ్యారు. "మద్యం తాగి సభకు వచ్చారా? మీరు చేస్తున్నది సరైన పని కాదు. దీన్ని సహించేది లేదు" అని తీవ్రస్వరంతో అన్నారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు నిరసన తెలుపుతూ సభ నుంచి వాకౌట్ చేశారు.

**వయసు పెరిగి కోపం వస్తోంది...**

కాగా, మద్యం సాగి సభకు వచ్చారా అంటూ సీఎం అసెంబ్లీలో గద్దించడంపై బీజేపీ సీనియర్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో ఆదరణ తగ్గి వయసు పెరుగుతుండటంతో ఆయనకు కోపం పెరుగుతోందని ఆ పార్టీ నేత గిరిరాజ్ సింగ్ విమర్శించారు. నితీష్ పని అయిపోయిందని, అందుకే కోపం ప్రదర్శిస్తున్నారని బీజేపీ ఎంపీ సుశీల్ కుమార్ మోదీ అన్నారు. నితీష్ వ్యాఖ్యలకు నిరసనగా అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసిన విపక్ష ఎమ్మెల్యేలు సభ బయట నిరసన ప్రదర్శన నిర్వహించారు.

## జగన్‌రెడ్డి సర్కార్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు



**ఢిల్లీ:** సీఎం జగన్‌రెడ్డి సర్కార్‌కు సుప్రీంకోర్టు లో చుక్కెదురైంది. అయ్యన్నపాత్రుడు కేసులో హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వడానికి సుప్రీం నిరాకరించింది. ఏపీ సీఐడీ కేసులో అయ్యన్నపాత్రుడికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. భూ ఆక్రమణకు సంబంధించి అయ్యన్నపై సీఐడీ కేసు నమోదు చేసింది. 10 ఏళ్లపైన శిక్ష పడే సెక్షన్ 467 ఈ కేసులో వర్తించదని హైకోర్టు తీర్పు ఇచ్చింది. జలవనరుల శాఖ ఇచ్చిన ఎన్ఓసీ విలువైన పత్రాల నిర్వచనం కిందకు రాదని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని సుప్రీంను ఏపీ సర్కార్ ఆశ్రయించింది. హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణ ఫిబ్రవరి 3కి కోర్టు వాయిదా వేసింది.

## మళ్లీ పాతపాటే పాడుతున్నారు ఈ రైల్వే మంత్రి



**న్యూఢిల్లీ:** రైళ్లలో సీనియర్ సిటిజన్లకు రాయితీల పునరుద్ధరణపై కేంద్రం పెదవి విరిచింది. ఖర్చులు తడిసిమోపెడవుతున్నందున ఇప్పటికిప్పుడు రాయితీలు పునరుద్ధరించ లేమని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలియజేశారు. రైళ్లలో సీనియర్ సిటిజన్లకు టిక్కెట్ల రాయితీని ఎప్పుడు పునరుద్ధరిస్తారని మహారాష్ట్రకు చెందిన ఇండిపెండెంట్ ఎంపీ నవనీత్ రాణా లోక్‌సభలో బుధవారంనాడు అడిగిన ప్రశ్నకు మంత్రి ఈమేరకు సమాధానం ఇచ్చారు. గతంలో సీనియర్ సిటిజన్లకు రైళ్లలో 40 నుంచి 50 శాతం టిక్కెట్ రాయితీ ఉండేది. కరోనా సమయం నుంచి ఈ రాయితీలను కేంద్ర నిలిపివేసింది."గత ఏడాది ప్రయాణికుల సేవల కోసం రూ.59 వేల కోట్లు రాయితీ ఇచ్చాం. ఇది పలు రాష్ట్రాల బట్జెట్ కంటే కూడా ఎక్కువ. పెన్షన్లు, వేతన బిల్లులు చాలా ఎక్కువగా ఉన్నాయి" అని మంత్రి తన సమాధానంలో తెలిపారు. రైల్వేల వార్షిక పెన్షన్ బిల్లు రూ.60,000 కోట్లు ఉందని, వేతన బిల్లులు రూ.97,000 కోట్లు, ఇంధనం కోసం రూ.40,000 కోట్లు ఖర్చవుతున్నాయని ఆయన చెప్పారు. ఒకవేళ ఏదైనా కొత్త నిర్ణయాలు తీసుకుంటే అప్పుడు రాయితీ అంశాన్ని పరిశీలిస్తామని, ప్రస్తుతానికైతే ఆ పరిస్థితి లేదని అన్నారు. ప్రతి ఒక్కరూ రైల్వేల స్థితిగతులను చూడాలని కోరారు.ప్రస్తుతం వందే భారత్ రైళ్లను సిట్టింగ్ కెపాసిటీతో 500 నుంచి 55 కిలోమీటర్ల గరిష్ట దూరం నడుపుతున్నామని, పడుకునే సదుపాయం అందుబాట్లులోకి వస్తే దూర ప్రయాణాలకు ఈ రైళ్లను వినియోగిస్తామని మరో ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. రామాలయ నిర్మాణం పూర్తయ్యేనాటికి దేశంలోని మారుమూల ప్రాంతాల నుంచి అయోధ్యకు అనుసంధానిస్తూ రైళ్లు నడిపేందుకు ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. 41 ప్రధాన రైల్వేస్టేషన్ల రీడవలప్‌మెంట్ పనులు జరుగుతున్నామని, మిగిలిన స్టేషన్లకు కూడా దశలవారిగా అభివృద్ధి చేస్తామని అన్నారు. 2030 నాటికి రైల్వేలను కాలుష్య రహితంగా రూపొందించేందుకు కృషి చేస్తున్నమని చెప్పారు.

## ప్రజలను ఆకర్షించే జంతువులను తీసుకువస్తాం



**అమరావతి:** ఏపీ అటవీశాఖపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. తిరుపతి, విశాఖ జూపార్కు అభివృద్ధిపై ప్రధానంగా చర్చ నిర్వహించారు. ప్రజలను ఆకర్షించే జంతువులను తీసుకువస్తామని మంత్రిఅన్నారు. దేశంలోని ఇతర జూపార్కులతో జంతువుల ఎక్స్ఛేంజ్ చేయాలని ఆదేశించారు. కపిలతీర్థం నుంచి జూపార్క్ వరకు మెమో ట్రైన్ ఏర్పాటు చేయాలని... తిరుపతిలోని బయోట్రిమ్ ద్వారా రైతులకు మేలుజాతి మొక్కలు అందించాలని తెలిపారు. అటవీశాఖ పరిశోధన కేంద్రాలను బలోపేతం చేస్తామన్నారు. బయోడైవర్సిటీ బోర్డ్ ద్వారా అరుదైన జీవ, జంతుజాలాన్ని పరిరక్షిస్తామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు.

## మాతా శిశు సంరక్షణలో తెలంగాణ భేష్

### రాష్ట్రానికి మరో రెండు జాతీయ అవార్డులు




మాతా శిశు సంరక్షణలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు జాతీయస్థాయిలో మరోసారి గుర్తింపు లభించింది. గర్భిణుల సంరక్షణకు మన రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలు ఉత్తమమైనవని కేంద్ర ప్రభుత్వం ప్రశంసించింది. కేంద్ర ఆరోగ్యశాఖ ఢిల్లీలో నిర్వహిస్తున్న నేషనల్ మెటర్నల్ హెల్త్ వర్క్ షాప్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణకు రెండు అవార్డులను ప్రకటించింది. మాతృ మరణాలను పూర్తిగా నివారించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ తీసుకుంటున్న చర్యలను కేంద్రం అభినందించింది. బుధవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ చేతులమీదుగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున జాయింట్ డైరెక్టర్ (మెటర్నల్ హెల్త్) డాక్టర్ ఎస్ పద్మజ అందుకున్నారు.దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిడ్ వైఫరీ ( %వశ్రీఖఅస్త్రుఖు వీఅఎషఖటవతీఎ ఝతీవ% ) వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు కురిపించింది. ఈ విధానంతో నాణ్యమైన ప్రసవ సేవలు గర్భిణులకు మరింతగా చేరువైనట్టు పేర్కొంది. తెలంగాణలో ప్రసవ సేవలను మరింత మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే తొలిసారి మిడ్ వైఫరీ వ్యవస్థను తీసుకొచ్చింది. ఎంపిక చేసిన నర్సులకు అత్యుత్తమ శిక్షణ అందించింది. ఇప్పటివరకు ఇలా శిక్షణ పొందిన 212 మంది మిడ్ వైఫరీలను ప్రభుత్వం 49 హాస్పిటల్స్‌లో నియమించింది. వీరు గర్భిణులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, వ్యాయామం చేయించడంతో పాటు, మానసికంగా సంసిద్ధం చేయిస్తున్నారు. ప్రస్తుతం మరో 141 మంది శిక్షణ పొందుతున్నారు. వీరు త్వరలోనే అందుబాటులోకి రానున్నారు. ఈ విధానం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది.

**హై రిస్క్ కేసుల గుర్తింపులో దేశంలోనే రెండో స్థానం**

ఇక హైరిస్క్ ఉన్న గర్భిణులను గుర్తించడం, చికిత్స అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో తమిళనాడు ఉంది. మాతృ మరణాలను పూర్తిగా తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ఎండింగ్ ప్రివెంటబుల్ మెటర్నల్ మోర్టాలిటీ (%జూవీవీ%) కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. హై రిస్క్ గర్భిణులను ముందస్తుగా గుర్తించడం, వారిని నిరంతరం పరిశీలించడం ( ట్రాకింగ్), ఉత్తమ చికిత్స అందేలా రిఫర్ చేయడం కోసం వైద్య అధికారులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం లతో ప్రత్యేక విధానాన్ని అభివృద్ధి చేసింది. వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చింది. దీంతో హై రిస్క్ కేసులను ముందుగా గుర్తించి, వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించి, ఆసుపత్రులకు తరలించి, సరైన చికిత్స అందించే అవకాశం కలిగింది. దీంతోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న కేసీఆర్ కిట్, అమ్మఒడి వాహన సేవలు గర్భిణులకు వరంగా మారాయి. ఫలితంగా రాష్ట్రంలో మాతృ మరణాలు గణనీయంగా తగ్గాయి.

**హర్షం వ్యక్తం చేసిన ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు**

సీఎం కేసీఆర్ ఆలోచనతో రాష్ట్రంలో అమలు చేస్తున్న మాతా శిశు సంరక్షణ చర్యలు సత్ఫలితాలిస్తున్నాయని మంత్రి హరీశ్ రావు కొనియాడారు. మరో రెండు కేంద్ర ప్రభుత్వ అవార్డులు రావడం రాష్ట్ర వైద్య సిబ్బంది పనితీరుకు నిదర్శనమని తెలిపారు. మాతృ మరణాలు తగ్గించడంలో మన పురోగతిని ఇటీవల శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వే కూడా వెల్లడించిందన్నారు. 2014లో 92 గా ఉన్న ఎంఎంఆర్ ఇప్పుడు 43కు తగ్గటం గొప్ప విషయమన్నారు. ఈ ఘనతలు సాధించడంలో క్షేత్రస్థాయిలో ఉండి వైద్య సేవలు అందించే ఆశాలు, ఏఎన్ఎంల నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వైద్యాధికారుల నిరంతర కృషి ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అందరికీ అభినందనలు తెలిపారు.

## టీఎంసీలో చేరిన సుప్రీంకోర్టు న్యాయవాది.. మమతా బెనర్జీ 'పులి' అన్న మజీద్

**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది మజీద్ మెమన్ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో చేరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీని 'పులి' అని ఆయన అభివర్ణించారు. ప్రజాస్వామ్యాన్ని, దేశ ధర్మాన్ని పరిరక్షించడానికే తాను టీఎంసీలో చేరినట్లు ఆయన తెలిపారు. 'టీఎంసీ నాయకురాలి(మమత)ది పులి గొంతు. పశ్చిమ బెంగాల్‌లోనే కాదు దేశవ్యాప్తంగా వినిపిస్తోంది. లోటుపాట్లు ఉన్నప్పటికీ డబ్బు, కండబలాన్ని ఆమె ఎదుర్కొన్నారు' అని ప్రశంసించారు. దేశవ్యాప్తంగా శాంతిభద్రతలను కేంద్ర ఏజెన్సీలు దుర్వినియోగం చేస్తున్నాయని విమర్శించారు. ఈ తరుణంలో తృణమూల్ దానిని సవాల్ చేస్తున్నదని అన్నారు.కాగా, తమ పార్టీ బలపడు తోందని టీఎంసీ పేర్కొంది. 'తృణమూల్ కుటుంబం బలపడుతోంది. ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో, ప్రముఖ క్రిమినల్ లాయర్, ఎన్సీపీ మాజీ ఎంపీ మజీద్ మెమన్ ఇవాళ ఢిల్లీలో ఎంపీ సౌగత్ రాయ్, పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ ఎంపీ డెరెక్ ఒబ్రియన్ సమక్షంలో టీఎంసీలో చేరారు' అని ట్వీట్ చేసింది.మరోవైపు రాజ్యసభ మాజీ సభ్యుడైన మజీద్ మెమన్ ఇటీవల శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల ఆ పార్టీని వీడినట్లు తెలిపారు. అయితే మరోసారి రాజ్యసభకు అవకాశం ఇవ్వకపోవడంతో ఆయన అసంతృప్తితో ఎన్సీపీని వీడినట్లు తెలుస్తున్నది.

## నేరస్థులకు అంత ధైర్యం ఎలా వచ్చింది?'..

### బాలికపై యాసిడ్ దాడి ఘటనపై కేజ్రీవాల్ స్పందన



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో బాలికపై జరిగిన యాసిడ్ దాడిపై సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. 'నేరస్థులకు అంత ధైర్యం ఎలా వచ్చింది?' అని ప్రశ్నించారు. ఢిల్లీలోని ప్రతి ఆడబిడ్డ భద్రత తమకు ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ మేరకు ఒక ట్వీట్ చేశారు. 'దీనిని అస్సలు సహించలేం. నేరస్థులకు అంత ధైర్యం ఎలా వచ్చింది? ఢిల్లీలోని ప్రతి ఆడబిడ్డ భద్రత మాకు ముఖ్యం' అని హిందీలో ట్వీట్ చేశారు. బాలికపై యాసిడ్ దాడికి సంబంధించిన న్యూస్ వీడియో క్లిప్‌ను కూడా షేర్ చేశారు.కాగా, బుధవారం ఉదయం నైరుతీ ఢిల్లీలోని ద్వారకా మెట్రో స్టేషన్ వద్ద సోదరితో కలిసి ఉన్న 12వ తరగతి చదువుతున్న బాలిక ముఖంపై బైక్‌పై వచ్చిన ఇద్దరు యాసిడ్ పోశారు. బాధిత బాలికను సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేసి చికిత్స అందిస్తున్నారు. ఆమె ముఖం, కళ్లకు 8 శాతం మేర యాసిడ్ వల్ల కాలిన గాయాలయ్యాయని వైద్యులు తెలిపారు.మరోవైపు ఆ బాలిక ఇద్దరు యువకులపై అనుమానం వ్యక్తం చేసింది. దీంతో పోలీసులు ఒకర్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. నిందితులను గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. ఢిల్లీ మహిళా కమిషన్ (డీసీడబ్ల్యూ) కూడా ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది. కేసు నమోదు గురించి, ఆ బాలిక గతంలో చేసిన ఫిర్యాదులపై శుక్రవారంలోగా వివరణ ఇవ్వాలని ఢిల్లీ పోలీస్‌ను ఆదేశించింది.

## ఇంధన పరిరక్షణలో తెలంగాణకు మరో జాతీయ అవార్డు




**ఢిల్లీ :** ఇంధన పరిరక్షణ రంగంలో చేస్తున్న కృషికి గాను తెలంగాణకు మరో జాతీయ అవార్డు వరించింది. గ్రూప్ 2లోని రాష్ట్రాల్లో తెలంగాణకు నిర్దేశిత సంస్థగా ఉన్న తెలంగాణ పునరుత్పాధక ఇంధన అభివృద్ధి సంస్థ(రెడ్కో) సర్టిఫికేట్ ఆఫ్ మెరిట్ అవార్డు అందుకుంది. 32వ జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి రాజ్ కుమార్ సింగ్ చేతుల మీదుగా తెలంగాణ రెడ్కో చైర్మన్ వై.సతీశ్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ జానయ్య ఈ అవార్డును అందుకున్నారు.చైర్మన్ సతీశ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రెడ్కో సంస్థ పర్యావరణ పరిరక్షణలో భాగంగా కర్బన ఉద్గారాల వాడకాన్ని తగ్గించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్ ను మున్సిపల్ యాక్ట్ లో చేర్చిన రాష్ట్రంగా తెలంగాణ ఘనత సాధించిందన్నారు.విద్యుత్ వినియోగాన్ని తగ్గించేలా భవన నిర్మాణ దశ నుంచే చర్యలు తీసుకుంటున్నామన్నారు.పరిశ్రమల్లోనూ విద్యుత్ ఆదా అయ్యే విధంగా యంత్రాల వినియోగం, మార్పులపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ రంగంలో నాసిరకం మోటార్లతో అధిక విద్యుత్ వినియోగం జరగకుండా వాటి స్థానంలో స్టార్ రేటెడ్ మోటార్ల ఏర్పాటుకు రైతులను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు, పోస్టాఫీసులు, పోలీస్ స్టేషన్లు, స్కూళ్లు, దేవాలయాల్లో తక్కువ విద్యుత్ తో పనిచేసే ఎల్ఈడీ లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేశామని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటన్నింటిని గుర్తించిన బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ రాష్ట్రానికి అవార్డు ప్రకటించిందని తెలిపారు. సంస్థకు వెన్నంటి ఉండి సహాయసహకారాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ , ఐటీ మంత్రి